ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి



RNI TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు



NO
SMOKING
ALCOHOL
SAY NO TO DRUGS



Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 73 గురువారం 26 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 73 Thursday 26 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-


## ఉగాది కానుకగా
# ఇందిరమ్మ ఇళ్లు

- హైదరాబాద్ వాసుల కోసం సర్కార్ ప్రత్యేక ప్రణాళిక
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు ఏర్పాట్లు
- ఉగాదిలోగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించాలని లక్ష్యం
- సొంత స్థలం ఉన్న పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం
- మురికివాడల్లో మోడల్ కాలనీల నిర్మాణం.. 28 వేల డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీకి ప్లాన్
- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 3 లక్షల ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వం



**తొలివార్త, హైదరాబాద్, ఫిబ్రవరి 25 :**
హైదరాబాద్ నగరంలోని నిరుపేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోనూ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఉగాది పండగలోపు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు - మిగతా 2 లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం




- ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ
- ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ
- రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం




## తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కుమ్మెర జాతర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం
- చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్
- సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్
- నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్

## భారత జెండా రంగులతో
# వెలిగిపోయిన ఇజ్రాయెల్ పార్లమెంట్

- మోదీకి అరుదైన గౌరవం
- ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని మోదీ
- తన పర్యటన చారిత్రకమని, ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయని విశ్వాసం
- ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న తొలి భారత ప్రధాని
- 2017 తర్వాత ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించడం ఇది రెండోసారి




**తొలివార్త, ఢిల్లీ, ఫిబ్రవరి 25 :**
ప్రధాని నరేంద్ర మోదీ తన ఇజ్రాయెల్ పర్యటనపై స్పందిస్తూ, ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందన్న పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2017 తర్వాత మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించడం ఇది రెండోసారి. ఈ పర్యటన చారిత్రకమని, ఇరు దేశాల స్నేహానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని ఆయన అభివర్ణించారు.మోదీ పర్యటన సందర్భంగా ఇజ్రాయెల్ ఘన స్వాగతం పలికింది. "ప్రధాని మోదీకి స్వాగతం పలకడానికి ఇజ్రాయెల్ మొత్తం ఉత్సాహంగా ఉంది. ఆయన ఇజ్రాయెల్‌కు నిజమైన స్నేహితుడు" అని ఆ దేశ ప్రతిపక్ష నేత యాయిర్ లాపిడ్ పేర్కొన్నారు. దీనికి తోడు, మోదీ గౌరవార్థం ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెస్సెట్' భవనాన్ని మంగళవారం రాత్రి భారత త్రివర్ణ పతాక రంగులతో దేదీప్యమానంగా అలంకరించారు. ఈ గౌరవానికి మోదీ ధన్యవాదాలు తెలుపుతూ, నెస్సెట్‌లో ప్రసంగించేందుకు - మిగతా 2 లో

## 40 దేశాల నుంచి కోళ్లు, కోడిగుడ్లపై నిషేధం విధించిన సౌదీ అరేబియా

- జాబితాలో భారత్, చైనా
- బర్డ్ ఫ్లూ తదితర కారణాలతో నిషేధం విధించిన సౌదీ
- అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాలపై పాక్షిక నిషేధం
- అంతర్జాతీయ పరిస్థితులను సమీక్షిస్తూ జాబితాను సవరిస్తామని వెల్లడి
- పౌల్ట్రీ ఉత్పత్తులకు ఈ నిషేధం నుండి మినహాయింపు
- మరో 16 దేశాల్లోని నిర్దిష్ట ప్రాంతాలపై పాక్షిక ఆంక్షలు




## ట్రంప్ 'సోలార్' బాంబ్..!

- భారత సోలార్ ఉత్పత్తుల దిగుమతులపై 126% సుంకం
- ఇండోనేసియా, లావోస్ లపైనా భారీ సుంకాలు
- సుప్రీంకోర్టు షాక్ ఇచ్చినా తగ్గని అమెరికా అధ్యక్షుడు
- అమెరికాలో క్లీన్ ఎనర్జీ ధరలు పెరిగినా సరే, చైనా లేదా భారత్ వంటి దేశాల నుంచి దిగుమతులను తగ్గించి, స్థానిక తయారీని పెంచాలన్నదే ట్రంప్ మొండి పట్టుదల







## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

- వైసీపీ అధినేత జగన్
- నందిపల్లి గ్రామంలోని ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జగన్
- భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని వ్యాఖ్య
- గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల పునర్నిర్మాణం జరగడం వల్ల ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు
- ఆలయ కమిటీని అభినందించిన జగన్

## 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం



- పారిశ్రామికాభివృద్ధికి 'క్లస్టర్' వ్యూహం
- ఉద్యోగాల కల్పనపై మంత్రి లోకేష్ కీలక ప్రకటన
- క్లస్టర్ల విధానంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల గుర్తించామన్న మంత్రి లోకేశ్
- ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలకు 'నైపుణ్యం' పోర్టల్
- పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల బలోపేతం

**తొలివార్త, అమరావతి, ఫిబ్రవరి 25 :**
రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసి, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం 'క్లస్టర్ బేస్డ్' విధానంతో ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ - మిగతా 2 లో

## రాష్ట్రం కోసమే
# జనసేన,బీజేపీతో కలిశాం

- మార్కాపురంలో చంద్రబాబునాయుడు
- మార్కాపురం జిల్లా కళ, వెలిగొండతో జలకళ, హార్టికల్చర్ రైతుల జీవితాల్లో కళకళ కార్యక్రమంలో చంద్రబాబు
- వేదిక వద్ద ఏర్పాటు చేసిన ర్యాంపుపై కలియతిరుగుతూ ప్రసంగం
- వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ
- గత వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం
- రాష్ట్రం కోసమే జనసేన, బీజేపీతో కలిసి ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ఆశీస్సులు అందుకున్నామని అన్నారు
- అరకు నుంచి ఉమ్మడి ప్రకాశం వరకు ఒక్క సీటు కూడా వైసీపీకి రాలేదని అన్నారు
- మార్కాపురానికి మరో వరంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ



**తొలివార్త, అమరావతి, ఫిబ్రవరి 25 :**
గత వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పునర్నిర్మాణం కోసం గత ఎన్నికల్లో ప్రజల సహకారం కోరానని తెలిపారు. రాష్ట్రం కోసమే జనసేన, బీజేపీతో కలిసి ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ఆశీస్సులు అందుకున్నామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేటుతో అఖండ విజయం కట్టబెట్టారని ఆనందం వ్యక్తం చేశారు. అరకు నుంచి ఉమ్మడి ప్రకాశం వరకు ఒక్క సీటు కూడా వైసీపీకి రాలేదని అన్నారు.'మార్కాపురం జిల్లా కళ, వెలిగొండతో జలకళ, హార్టికల్చర్ రైతుల జీవితాల్లో కళకళ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన ర్యాంపుపై కలియతిరుగుతూ - మిగతా 2 లో

# సంపాదకీయం

## చిగురాశలపై పిడుగుపాటు



సమాజంలో ఉండే అసమానతలకూ, అంతరాలకూ చట్టాల ద్వారా, మధ్యవర్తిత్వంతో సహా ఇతరేతర మార్గాల ద్వారా సామరస్యపూర్వకమైన పరిష్కారం సాధించటం రాజ్యం చేయాల్సిన పని. అందుకు రాజ్యాంగం, దాని ద్వారా ఏర్పడే భిన్న వ్యవస్థలు పనిచేస్తుంటాయి. కుటుంబాల్లో తరాల మధ్య తలెత్తే సమస్యలకు కూడా ఆ పరిధిలోనే పరిష్కారాలుంటాయి. ఇతరత్రా సమస్యల మాటేమో గానీ, పెళ్లి విషయంలో మాత్రం అదేం కుదరదంటున్నది గుజరాత్ ప్రభుత్వం. వివాహం గురించి తల్లిదండ్రులకు చెప్పి, వాళ్ల అనుమతి తీసుకోవాలని ఆంక్షలు విధించటానికి సిద్ధపడుతోంది. ఇందుకోసం 2006 నాటి వివాహ నమోదు చట్టాన్ని సవరించదల్చుకున్నట్టు ప్రకటించింది. పరస్పరం ఇష్టపడి పెళ్లాడాలనుకునే జంటలకు ఇప్పటికే అనేకానేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. కులాలు, మతాలు, ప్రాంతాలు, ఆర్థిక అసమానతలు అందులో కొన్ని. ఈ గోదాలోకి తాను కూడా జొరబడి గుజరాత్ సర్కారు ఏం సాధించదల్చుకున్నదో అనూహ్యం. ప్రజాస్వామ్యంలో 18 ఏళ్ల వయసు నిండినవారు ఓటేయటానికి, పోటీ చేయటానికి అర్హులు. ప్రభుత్వాలను మార్చవచ్చు. జనం ఆమోదం పొంది ఎన్నికైతే ప్రభుత్వంలో భాగమై విధానాలు రూపొందించవచ్చు. కానీ ఆ వయసువారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకోవటానికి వీల్లేదని, అందుకు మరొకరి ఆమోదముద్ర తప్పనిసరని అనటం ఆశ్చర్యకరం. ఇలాంటి తలకిందుల ఆలోచనలు చేయటం గుజరాత్‌తోనే మొదలు కాలేదు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు ఈ పనే చేశాయి. ఎనిమిదేళ్ల క్రితం కేరళకు చెందిన హదియా అనే యువతి కేసులో... తనకు నచ్చిన జీవితభాగస్వామి ఎవరో నిర్ణయించుకునే స్వేచ్ఛ మైనారిటీ తీరిన ప్రతి ఒక్కరికీ ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ బంధంలో తల్లిదండ్రులు గానీ, కుల మత పెద్దలు గానీ జోక్యం చేసుకోవడం చెల్లదని చెప్పింది. నచ్చిన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవటం రాజ్యాంగం 21వ అధికరణం ద్వారా ప్రసాదించిన జీవించే హక్కులో భాగమని కూడా తెలిపింది. 2021లో అలహాబాద్ హైకోర్టు, కర్ణాటక హైకోర్టులు సైతం ఈ సంగతినే స్పష్టం చేశాయి. గత వారం గుజరాత్ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి వివాహ నమోదు చట్టాన్ని సవరించాలనుకోవటానికి చూపిన కారణాలు హాస్యాస్పదమైనవి. పెళ్లిళ్ల నమోదు నిబంధనల్ని కఠినతరం చేయాలని వివిధ సామాజిక సంస్థల నాయకుల నుంచి వినతులొచ్చాయట. బాధ్యతాయుతమైన ప్రభుత్వమైతే అది అసాధ్యమని వారికి నచ్చజెప్పాలి. వివాహాల నమోదు చట్టం రాష్ట్రాల పరిధిలోనే ఉంటుంది. దాన్ని సవరించే హక్కు కూడా ఉంటుంది. కానీ అది రాజ్యాంగానికి లోబడి ఉండాలి. అసలు ఇప్పుడు తీసుకురాదల్చుకున్న సవరణల్లో స్పష్టత లేదు. పెళ్లి గురించి తల్లిదండ్రులకు చెప్పారా లేదా అని అడగటం, వారికి చెప్పాలని నిబంధన విధించటం తప్ప వారు అంగీకరించని పక్షంలో చట్టం ఏం చేస్తుందో, పర్యవసానాలెలా ఉంటాయో చెప్పటం లేదు. పెళ్లి నమోదు చేస్తారా లేదా అన్న విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఇది అతి తెలివి. ఏదో రకంగా పెళ్లి సంగతి తల్లిదండ్రుల చెవినబడితే చాలు... ఆ తర్వాత వాళ్లూ వాళ్లూ పడతారని చేతులు దులుపుకోవటం! ఇలాంటి సందర్భాల్లో మన దేశంలో ఏమవుతున్నదో కనబడుతూనే ఉంది. తమ కులంవాడు కాదని, 'తక్కువ' కులస్థుడని అనుకున్న మరుక్షణం హంతకులుగా మారు తున్న తల్లిదండ్రులు కోకొల్లలు. కనీసం ఇప్పుడైతే కొంత కాలం గడిచాకనో, బిడ్డ పుట్టాకనో ఆవేశం తగ్గించుకుని అక్కున చేర్చుకుంటున్నవారు అక్కడక్కడ కనబడు తున్నారు. ఈ చట్టం కనీసం అందుకు కూడా అవకాశం ఇవ్వదల్చుకున్నట్టు లేదు. కొన్నేళ్ల క్రితం 'లవ్ జిహాద్' మాట తెగ ప్రచారం చేశారు. ప్రేమ పేరిట మతాంతీకరణ జరుగుతున్నదని భూమ్యాకాశాలు ఏకం చేశారు. 'కేరళ ఫైల్స్' చిత్రం దాని ఆధారంగానే నిర్మించారు. కానీ ఆ వంకన మతాంతర వివాహాలను వివాదాస్పదం చేయటం తప్ప సాధించిందేమీ లేదు. రాజకీయపక్షాలు తమ ప్రయోజనాల కోసం ఏమైనా చెబుతాయి. రాజ్యం అలాంటి అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఉన్న సమస్యల్ని పెంచకూడదు. తానే సమస్యగా మారకూడదు.

## రాష్ట్రం కోసమే జనసేన, బీజేపీతో కలిశాం



**మొదటిపేజీ తరువాయి** – ప్రజల హర్షాతిరేకాల మధ్య ఆయన ప్రసంగించారు.వచ్చే ఎన్నికల్లో ప్రకాశం, మార్కాపురం జిల్లా అంతా కూటమిని వంద శాతం గెలిపించాలని కోరారు. 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలుకు వెళ్లాల్సిన ఇబ్బందిని తొలగిస్తూ మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నామని అన్నారు. మార్కాపురం జిల్లా మదనపల్లి జిల్లా, అలాగే పోలవరం జిల్లాను కూడా ఏర్పాటు చేశామని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలు నీరు, సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డారని, మార్కాపురానికి మరో వరంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.గతంలో ఈ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశానని, అదే ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఇప్పుడు తనకు అవకాశం వచ్చిందని అన్నారు. 2019–24 మధ్య రాష్ట్రానికి చీకటి రోజులు అని వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు ఒక్క అడుగు పడలేదని అన్నారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే 4.35 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, కనిగిరి లాంటి నియోజకవర్గాలతో పాటు ఉదయగిరి, కడప, బద్వేలుకు కూడా నీళ్లు వెళ్తాయని అన్నారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు ఇచ్చేవాళ్లమని వెల్లడించారు. గత పాలకుడు పనులు పూర్తి అయ్యాయని దొంగ నాటకాలు ఆడారని, పనులు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని విమర్శించారు. నిజంగానే ప్రాజెక్టు పనులు పూర్తి అయి ఉంటే ఇప్పుడు నేను రావాల్సిన అవసరమే ఉండేది కాదని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తి చేస్తానని నాలుగు సార్లు సభలు పెట్టి నాలుగు తేదీలు ఇచ్చాడని అన్నారు. ఉత్తుత్తి ప్రాజెక్టుకు రిబ్బన్ కట్ చేసి మోసం చేశాడని మాజీ ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. రూ.9081 కోట్ల నిధులు ఈ ప్రాజెక్టుకు అవసరమని, ఇప్పటి వరకు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశామని, మరో రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావని అన్నారు.గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. రూ.456 కోట్లతో విలువైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసి బహిరంగ సభకు వచ్చానని తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు ఖర్చు చేసి పనులు అయిపోయాయని పంగ నామాలు పెట్టారని మండిపడ్డారు. ఎవరు మంచి చేస్తే వారికి అండగా నిలుస్తేనే ప్రజల జీవితాలు మెరుగవుతాయని అన్నారు.

## 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి** – మంత్రి నారా లోకేశ్ తెలిపారు. సూపర్–6 హామీల్లో భాగంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై ప్రభుత్వ ప్రణాళికను ఆయన వివరించారు.ఈ కొత్త విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, కడప–చిత్తూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్, నెల్లూరులో గ్లాస్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైసెస్ వంటి క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకే చోట ప్రధాన పరిశ్రమలతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పడం ద్వారా బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించడమే తమ లక్ష్యమని వివరించారు.పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో తయారయ్యే ప్రతి 100 ఏసీలలో 50 మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయని, డైకిన్, ఎల్జీ వంటి కంపెనీలు తమకు అవసరమైన కోర్సులను ఐటీఐలలో ప్రవేశపెట్టాలని కోరాయని చెప్పారు. పరిశ్రమల భాగస్వామ్యంతో కోర్సుల కరిక్యులమ్ మార్చి, యువతకు నాణ్యమైన శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, న్యాక్ ద్వారా 73,000 మందికి శిక్షణ ఇవ్వగా, వారిలో 40,000 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు.యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలు సులభంగా కల్పించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఒక వినూత్న పోర్టల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ప్రపంచంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత టెక్నాలజీతో ఈ పోర్టల్ పనిచేస్తుందని, దీని ద్వారా యువత తమ నైపుణ్యాలను స్వయంగా అంచనా వేసుకోవచ్చని, రెస్యూమ్ తయారు చేసుకోవచ్చని, ఆన్‌లైన్ కోర్సులు నేర్చుకోవచ్చని వివరించారు. ఏఐ ట్యూటర్ ద్వారా ఇంటర్వ్యూలకు కూడా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటివరకు నిర్వహించిన 1,587 జాబ్ మేళాల ద్వారా 1,08,747 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. నిర్మాణ రంగంలో ప్రపంచస్థాయి కార్మికులను తయారు చేసేందుకు న్యాక్‌ను 90 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేస్తామని మంత్రి లోకేశ్ సభకు హామీ ఇచ్చారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేసి ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించడమే తమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.



## ట్రంప్ 'సోలార్' బాంబ్..!



**మొదటిపేజీ తరువాయి** – "అమెరికా ఫస్ట్" నినాదంతో దూసుకుపోతున్న డొనాల్డ్ ట్రంప్, భారత వాణిజ్యాన్ని మరోసారి దెబ్బకొట్టారు. మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సోలార్ సెల్స్, ప్యానెల్స్ పై ఏకంగా 126 శాతం ప్రాథమిక డ్యూటీ విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో క్లీన్ ఎనర్జీ ధరలు పెరిగినా సరే, చైనా లేదా భారత్ వంటి దేశాల నుంచి దిగుమతులను తగ్గించి, స్థానిక తయారీని పెంచాలన్నదే ట్రంప్ మొండి పట్టుదలగా కనిపిస్తోంది.

**మూడు దేశాలపై కొత్త టారిఫ్ లు..**

భారత్ తో పాటు ఇండోనేసియా (86% నుంచి 143%), లావోస్ (81%) దేశాలపై కూడా ట్రంప్ ప్రభుత్వం ఈ భారాన్ని మోపింది. ఈ మూడు దేశాల నుంచి అమెరికాకు సుమారు 4.5 బిలియన్ డాలర్ల విలువైన సోలార్ ఉత్పత్తులు దిగుమతి అవుతున్నాయి. భారత ప్రభుత్వం తన సోలార్ పరిశ్రమలకు అడ్డగోలుగా సబ్సిడీలు ఇస్తోందని, దీనివల్ల అమెరికాలోని స్థానిక కంపెనీలు నష్టపోతున్నాయని వాణిజ్య శాఖ వాదిస్తోంది. అందుకే 'కౌంటర్ వైలింగ్ డ్యూటీ' పేరిట ఈ బాదుడు మొదలుపెట్టింది.

**సుప్రీం తీర్పును పక్కన పెట్టి..**

ట్రంప్ విధించిన సాధారణ సుంకాలను రద్దు చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించింది. అయినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గకుండా "విదేశీ సబ్సిడీలు" సాకుతో కేవలం కొన్ని రంగాలనే లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

భారత్ ప్రస్తుతం అమెరికాకు సోలార్ ప్యానెల్స్ ఎగుమతి చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ 126% డ్యూటీ వల్ల భారతీయ కంపెనీల ఉత్పత్తులు అమెరికాలో విపరీతంగా ప్రియం కానున్నాయి. దీనివల్ల ఆర్డర్లు తగ్గిపోయే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

**మొదటిపేజీ తరువాయి** – కడప జిల్లా వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వర ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొన్నారు. శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన హోమాలు, ప్రత్యేక అభిషేకాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. "భక్తి మార్గం ద్వారానే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల పునర్నిర్మాణం జరగడం వల్ల ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నందిపల్లిలో ఈ మహోత్సవాన్ని ఒక పండగలా నిర్వహించడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు.కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, ఇతర సభ్యులను జగన్ ప్రత్యేకంగా అభినందించారు. నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భారత జెండా రంగులతో వెలిగిపోయిన ఇజ్రాయెల్ పార్లమెంట్

**మొదటిపేజీ తరువాయి** – ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.స్థానిక మీడియా కూడా మోదీ పర్యటనకు విశేష ప్రాధాన్యత ఇచ్చింది. ప్రముఖ దినపత్రిక 'ది జెరూసలేం పోస్ట్' తన ముఖచిత్రంలో మోదీ ఫొటోను ప్రచురించి, "నమస్తే, రెండు ప్రాచీన దేశాలు కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాయి" అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది.ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌లతో సమావేశమై కీలక అంశాలపై చర్చలు జరపనున్నారు. రక్షణ, భద్రత, వ్యవసాయం, నీటి నిర్వహణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించడంపై దృష్టి సారిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించనున్నారు. అలాగే అక్కడి ప్రవాస భారతీయులతో కూడా ఆయన సమావేశం కానున్నారు. ఈ పర్యటన ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తుందని మోదీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## 40 దేశాల నుంచి కోళ్లు, కోడిగుడ్లపై నిషేధం విధించిన సౌదీ అరేబియా

**మొదటిపేజీ తరువాయి** – ప్రజారోగ్యం, ఆహార భద్రతను దృష్టిలో ఉంచుకుని గల్ఫ్ దేశం సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 దేశాల నుండి కోళ్లు (పౌల్ట్రీ), గుడ్ల దిగుమతిపై సౌదీ ఫుడ్ అండ్ డ్రగ్ అథారిటీ సంపూర్ణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతర్జాతీయంగా వ్యాపిస్తున్న వివిధ రకాల అంటువ్యాధులు, ముఖ్యంగా ప్రమాదకరమైన బర్డ్ ఫ్లూ తదితర వైరస్ ల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది.సౌదీ ప్రభుత్వం విడుదల చేసిన ఈ తాజా జాబితాలో భారత్‌తో పాటు చైనా, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఇండోనేషియా, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాలు ఉన్నాయి. వీటితో పాటు మరో 16 దేశాల్లోని నిర్దిష్ట ప్రాంతాలపై పాక్షిక ఆంక్షలు విధించింది. వీటిలో అమెరికా, ఆస్ట్రేలియా, ఇటలీ, ఫ్రాన్స్ వంటి దేశాలు ఉన్నాయి. అంతర్జాతీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఈ దేశాల జాబితాను సవరిస్తామని అధికారులు వెల్లడించారు.అయితే, ఈ నిషేధం కేవలం పచ్చి మాంసం, గుడ్లకు మాత్రమే వర్తిస్తుందని సౌదీ అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన పౌల్ట్రీ ఉత్పత్తులకు ఈ నిషేధం నుండి మినహాయింపు ఇచ్చారు. వైరస్ వ్యాప్తి చెందే అవకాశం లేని విధంగా ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు, ధృవీకరించబడిన

## ఉగాది కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

**మొదటిపేజీ తరువాయి** – అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్ల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే చేపట్టి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేశారు.

**సొంత స్థలం ఉన్నవారికి తొలి ప్రాధాన్యం**

ప్రస్తుతం సొంత స్థలం ఉండి కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు నిర్మించుకోలేని పేదలకు తొలి విడతలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వీరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుంది. గ్రేటర్ పరిధిలో సుమారు 12 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రాథమిక పరిశీలనలో 18 వేల మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే, ఈ జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, వారం రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయాలని భావిస్తున్నారు. ఆదాయ పరిమితి, భూ యాజమాన్య పత్రాలు, కుటుంబ పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

**బహుళ ప్రణాళికలతో ముందుకు**

మురికివాడల్లో నివసించే వారి కోసం "ఇందిరమ్మ మోడల్ కాలనీలు" నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. నగరానికి దూరంగా ఇళ్లు కేటాయిస్తే వారి జీవనోపాధి దెబ్బతింటుందనే ఉద్దేశంతో, వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే 5 నుంచి 10 అంతస్తుల భవనాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి అవసరమైన స్థల సేకరణపై మంత్రులు ఇటీవల అధికారులతో చర్చించారు. వీటితో పాటు, నగరంలో ఇప్పటికే సిద్ధంగా ఉన్న 28 వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను కూడా పేదలకు కేటాయించాలని నిర్ణయించారు. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.



**రాష్ట్రవ్యాప్తంగా జోరుగా పనులు**

ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు వేగంగా సాగుతోంది. ప్రభుత్వం ఇప్పటివరకు 3 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, వారిలో 2.50 లక్షల మంది లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించారు. వచ్చే నెలాఖరు నాటికి లక్ష ఇళ్లను పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం



**మొదటిపేజీ తరువాయి** – అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్–2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు.ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి



**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు.రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలువవద్దని అన్నారు.నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

RNI TGTEL/25/A5065

# ప్రాణాల్ని సైతం లెక్కచేయని దొంగల దురాగతాలు..

**పొలం లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి రాగి అల్యూమినియం మాయం**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్త సంధ్య) :** మణుగూరు మండలం సమితి సింగారం గ్రామ పంచాయతీ వేంకటపతి నగర్ ప్రాంతంలోని కోడిపుంజుల వాగు ప్రక్కన గల వ్యవసాయ క్షేత్రాల్లో గుర్తుతెలియని దుండగులు రెచ్చిపోయారు. బుధవారం ఉదయం విద్యుత్ మోటార్లు ఆన్ చేయడానికి వెళ్లిన రైతులు అక్కడి దృశ్యాన్ని చూసి షాక్‌కు గురయ్యారు. వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను కరెంట్ సరఫరా కొనసాగుతూనే ఉండగా కింద పడవేసి, అందులోని రాగి, అల్యూమినియం భాగాలను అపహరించినట్లు గుర్తించారు. ప్రాణాపాయం ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ఈ దుశ్చర్యకు పాల్పడటం స్థానికులను ఆందోళనకు గురిచేసింది. ట్రాన్స్ఫార్మర్ దెబ్బతినడంతో పంటలకు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఇప్పటికే ఎండలతో ఇబ్బందులు పడుతున్న రైతులు ఇప్పుడు నీటి కొరతతో పంటలు ఎండిపోతాయని వాపోతున్నారు. ఊరికి సమీపంలోనే ఇలాంటి దొంగతనాలు జరుగు తున్నప్పటికీ అడ్డుకట్ట లేకపోవడం బాధాకరమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్‌ను మరమ్మతు చేయాలని, నింది తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మానవత్వం చాటుకున్న మిత్రులు



**అచ్చంపేట ప్రతినిధి, ఫిబ్రవరి 24 (వార్త సంధ్య):** చారకొండ మండలం తుర్కలపల్లి గ్రామంలో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న వనం మహేందర్ గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న తోటి లారీ డ్రైవర్లు మిత్రులు .వనం మహేందర్ కుటుంబాన్ని.. తోటి డ్రైవర్లు అందరూ.కలిసి . 52000 .వేలు .. ఆర్థిక సహాయం కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు మరియు తదితరులు పాల్గొన్నారు

# కుమ్మెర బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..



**అచ్చంపేట ప్రతినిధి, ఫిబ్రవరి 25 (వార్త సంధ్య):** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కాంగ్రెస్ గూండాల దాడిలో మృతి చెందిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వారి కుటుంబానికి అండగా ఉంటామని, వారికి పది లక్షలతో ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి తక్షణ సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను కలిసి కుటుంబానికి సంఘీభావం తెలిపారు. తెలంగాణ సమాజం మొత్తం బాధతో, ఆవేదనతో తలదించుకునే దుర్మార్గమైన సంఘటన కుమ్మెరలో జరిగింది. పసిపాప హంతకులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కడు ముమ్మాటికి దోషినే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఎంపీ ఎవరైనా ఆ పసిపాప ప్రాణాలు తీసిన హంతకులకు అండగా నిలబడటం ముమ్మాటికి తప్పే హంతకుడు ఎవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా వారిని జైల్లో పెట్టాలి. దాడి చేసిన 8 మంది పైన ముమ్మాటికి హత్యానేరం కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ భాదిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలని కేటీఆర్ డిమాండ్ పసిపాపను హత్య చేసిన హంతకులను శిక్షించి జైల్లో వేయాలి, అవసరమైతే ఉరిశిక్ష వేయాలి కానీ బయటకి వదలవద్దని కేటీఆర్ డిమాండ్ చేశారు

# ఉమ్మెర గ్రామంలో జరిగిన దారుణ ఘటన బాధాకరం

**భద్రాద్రి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ( వార్త సంధ్య) :** నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉమ్మెర గ్రామంలో జరిగిన దారుణ ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించబడింది. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని ఉమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా రజక (చాకలి) కులానికి చెందిన ఒక కుటుంబంపై దాడి జరిగి, రెండు నెలల పసికందు మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. జాతరకు వెళ్లిన ఆ కుటుంబాన్ని టికెట్ విషయమై జరిగిన వాగ్వాదం తర్వాత దాడి చేసి, చిన్నారిపై అమానుషంగా ప్రవర్తించారని ఆరోపణలు ఉన్నాయి. గాయపడిన పసిపాప ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత విషాదకరం. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల మద్దతుతో సూపర్ బజార్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ అమరవీరుల స్థూపం వరకు కొనసాగింది. అనంతరం చిన్నారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు మాట్లాడుతూ, కుల వివక్షతో జరిగిన ఈ దారుణానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకురాళ్లు సత్తెనపల్లి విజయలక్ష్మి, ధనలక్ష్మి, డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కరిష రత్నకుమారి, మైనార్టీ నాయకురాలు కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని. కి ముఖ్య అతిథిగా హాజరైన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (వార్త సంధ్య):** రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "తెలంగాణ ప్రగతిశీల మహిళ సమ్మేళనం" కార్యక్రమాన్ని మార్చి 3వ తేదీ ఉదయం నాగోల్‌లోని పీ.ఎం.ఆర్. గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించ నున్నారు. ఈరోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారత, సమాన హక్కులు, విద్యా మరియు ఉపాధి అవకాశాల విస్తరణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారి ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని మహిళలు పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో నియోజకవర్గ పరిధిలోని పలువురు సీనియర్ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి తెలుగుదేశం పార్టీ విస్తరణే లక్ష్యం

**ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**



**కృష్ణాజిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 వార్త సంధ్య :** గొల్లపూడి,ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి తెలుగుదేశం పార్టీ విస్తరణే మా ప్రధాన లక్ష్యం" అని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ స్పష్టం చేశారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గొల్లపూడిలో నిర్మాణం చేయనున్న ఎన్టీఆర్ జిల్లా నూతన టీడీపీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టి బాబు ఇతర టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు.త్వరలో శు భముహూర్తంలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. స్థలాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, భవన రూపకల్పన, విభాగాల వారీ కార్యాలయ గదులు, సమావేశ మందిరం, మీడియా సెంటర్, శిక్షణ హాల్, డిజిటల్ కమ్యూనికేషన్ విభాగం, కార్యకర్తల కోసం ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక సాంకేతిక వసతులతో, పారదర్శకతకు ప్రతీకగా నిలిచే విధంగా కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం కేవలం భవనం మాత్రమే కాకుండాపార్టీ కార్యకలాపాలకు శక్తివంతమైన కేంద్రంగా, కార్యకర్తలకు మార్గదర్శక వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయ కేంద్రముగా నిలిచేల నిర్మాణం చేస్తామన్నారు. టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత ప్రతిష్టను సంపాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం, పరిపాలనా దక్షత, ప్రజలతో ఉన్న అనుబంధం ఆమెకు బలమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ విస్తరణ, యువతకు బాధ్యతల అప్పగింత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడం, సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం జిల్లా నడిబొడ్డున కార్యాలయం ఉండటం వల్ల అన్ని నియోజకవర్గాల ప్రజలకు, నాయకు లకు సులభంగా చేరుకునే అవకాశముంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ, ప్రజల అభిప్రాయాల సేకరణ, సమస్యలపై సమర్థవంతమైన స్పందనకు ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్ల పూడి టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద, రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మశేఖర్ , విజయవాడ మార్కెట్ చైర్మన్ నర్రా వాసు , ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను నాయక్, , టిడిపి నాయకులు బొర్రా తిరుపతిరావు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ లతో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జగన్ రాకతో పులకరించిన నందిపల్లి గ్రామం..

- వేలాదిమంది హోరున నినాదాలతో స్వాగతం..
- శ్రీశ్రీశ్రీ పార్వతీదేవి సమేత మహానందీశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనకు - ఏపీ మాజీ సీఎం
- భక్తి మార్గం ద్వారానే శాంతి, సౌభ్రాతృత్వం.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా ప్రతినిధి - ఫిబ్రవరి 25 - ( వార్త సంధ్య)** - మదనపల్లి :- కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వేంపల్లె మండల కేంద్రమైన నందిపల్లి గ్రామ సమీపంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయచోటి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి చొరవతో వెలసిన నందీశ్వర ఆలయం లో బుధవారం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న శాస్త్రోక్త కార్యక్రమాల్లో భాగంగా వేకువ జామున నుండే వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల సహస్రస్తాలతో స్వామి వారిని వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. స్వామివారికి వివిధ పూజ, హోమాది కార్యక్రమాల నడుమ నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం కనివిని ఎరుగని రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. భారీ భద్రత నడుమ ఆలయం వద్దకు విచ్చేసిన వైయస్ జగన్ ను భాజా భజంత్రీలతో, వేద పండితులు వేదమంత్రాలను పఠిస్తూ పూర్ణ కుంభాలతో ఆలయ అర్చకులు, వేదపండితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో సంప్రదాయమైన దుస్తులు ధరించి తలపాగా చుట్టుకొని వివిధ పుష్పాలను శిరస్సుపై పెట్టుకొని ఊరేగుతూ వేద పండితులకు అందజేశారు. తదనంతరం స్వామివారికి నియమ నిష్టలతో, భక్తిశ్రద్ధలతో, క కఠోర ఉపవాస దీక్షతో జరిగిన అభిషేకాలు, కలిశ పూజ, హోమాది కార్యక్రమాల్లో పాల్గొని వైయస్ జగన్ చేతుల మీదగా పూర్ణాహుతి కార్యక్రమం చేపట్టారు. అనంతరం వేదపండితులచే వేదాశీర్వచనం స్వీకరించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. నందీశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపన క్రతువును దగ్గరుండి వీక్షించిన ఆయన ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. మొత్తం రూ. 6 కోట్ల వ్యయంతో ఈ ఆలయం రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలని, భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని జగన్ తెలిపారు. నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, కమిటీ సభ్యులను జగన్ అభినందించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని తెలిపారు. గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని జగన్ ఆకాంక్షించారు. నందిపల్లి కార్యక్రమం ముగించుకొని అనంతరం జగన్ తిరిగి పులివెందులకు చేరుకున్నారు. అక్కడ భాకరాపురం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన బాధితులు, నాయకులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రికి పులివెందుల నివాసంలోనే బస చేసి గురువారం బెంగళూరుకు వెళ్లనున్నారని వైయస్ అవినాష్ రెడ్డి తెలిపారు..

# డ్రగ్స్ పై అవగాహన సైకిల్ ర్యాలీ

**ముఖ్యఅతిథిగా హాజరైన సినీ హీరో సుమన్**

**జాతర ను తలపించిన డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ**

**డీజే సౌండ్స్ లతో దద్దరిల్లిన ర్యాలీ**



**కృష్ణాజిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 వార్త సంధ్య :** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు అధ్వర్యంలో 30వ రోజుకు చేరిన డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ.పోలీస్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రగ్స్ పై అవగాహన సైకిల్ ర్యాలీ ఈ రోజు నందిగామ మండలం లోకి వచ్చిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికిన నందిగామ పోలీస్ సిబ్బంది.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం పలువురు పోలీస్ ఉన్నత అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత అధికారులు, రాజకీయ నాయకులు, విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువతి - యువతులు, సామాజిక కార్యకర్తలు, వ్యాపార వేత్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నడం జరిగింది.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**మంథని, ఫిబ్రవరి 25 (వార్త సంధ్య) :** ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు తెలుగు, హిందీ..సంస్కృతం,.. ఉర్దూ..పరీక్షలు జరిగాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలికల కళాశాలలో మొత్తం 208 మంది విద్యార్థులకు గాను 202 మంది హజరయ్యారు. బాలుర కళాశాలలో 158 మందికి గాను 154 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపటి నుంచి ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

# రాష్ట్ర ప్రజలందరిపై ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలి: ఎంపీ కేశినేని శివనాథ్

**రాయనపాడులో శ్రీ సోమేశ్వర స్వామి వారి శివ మందిరంలో విగ్రహ ప్రతిష్ట హోత్సవం**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు**



**కృష్ణాజిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 వార్తసంధ్య రాయనపాడు:** రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుడి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రసరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో చెరువు వద్ద నిర్మించిన శ్రీ సోమేశ్వర స్వామి వారి శివాలయంలో బుధవారం నిర్వహించిన శివలింగం, నందీశ్వరుడు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు వేదమంత్రాల నడుమ ఆలయ మర్యాదలతో ఎంపీ కేశినేని శివనాథ్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావాలను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు భక్తి, ఐక్యతకు ప్రతీకలని ఎంపీ పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయనపాడు సర్పంచ్ కాటంనేని పూర్ణ, రాయనపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శీలంనేని సాంబశివరావు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మ శేఖర్,జనసేన మైలవరం ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి గ్రామ టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఏసీబీ తనిఖీలలో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి సస్పెన్షన్..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 ( వార్త సంధ్య ) :** ఏసీబీ తనిఖీల్లో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవ సాయ అధికారి కే.అలివేణి ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరుగుతున్న అవకతవకల గురించి సమా చారం అందుకున్న ఏసీబీ శాఖ ఫిబ్రవరి 24న ఆకస్మిక తనిఖీలు నిర్వహించిందని, ఆ తనీఖీలలో పట్టు బడిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే. అలీవేణి ను సస్పెండ్ చేస్తున్నామని, మండల వ్యవ సాయ అధికారి పై క్రమశిక్షణ చర్యలు విచారణ ముగిసే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని, సస్పెన్షన్ కాలం లో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని ఆ ఉత్తర్వులలో కలెక్టర్ పేర్కొన్నారు.

## తరుచుగా క్లిష్టమైన ఆపరేషన్ల నిలయంగా
# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (వార్త సంధ్య) :** పెద్దపల్లి పట్టణానికి చెందిన 45 సంవత్సరాల ఒక మహిళ గర్భసంచి లో పెద్ద గడ్డ ఉండడం తీవ్రమైన కడుపు నొప్పి మరియు రక్త స్రావంతో పెద్దపల్లి మాతా శిశు కేంద్రంలో సంప్రదించడం జరిగింది. డ్యూటీ లో వున్న డాక్టర్ రవళిక అవసరమైన పరీక్షలు చేసి పేషెంట్ ను రెండు రోజుల క్రితం అడ్మిట్ చేయడం జరిగింది. సదరు పేషెంట్ కు బుధవారం విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి దాదాపు 2.5 కేజీల గడ్డను చాలా నైపుణ్యంతో తీయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అనసూయ, డాక్టర్ రామం మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ కూడా స్వయంగా పాల్గొన్నారు. దీనితో పాటు గ్రామం రానాపూర్ మండలం పాలకుర్తి చెందిన ఒక 25 సంవత్సరాల మహిళకు పిసిఓడి సమస్యతో ప్రెగ్నెన్సీ రావడం లేదు అని బాధపడుతూ7 పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించగా ,సదరు పేషెంట్ కి ఈ రోజు లాప్రోస్కోపిక్ పద్ధతిలో ట్యూబ్స్ యొక్క పని తనాన్ని పరిశీలించి ఒవేరియన్ డ్రిల్లింగ్ లాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహ రెడ్డి శస్త్ర చికిత్స చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ సాయి ప్రసాద్ మరియు డాక్టర్ భవాని లు పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ వల్ల సదరు పేషెంట్ కు ప్రెగ్నెన్సీ వచ్చే అవకాశాలు చాలా మెరుగు పడుతాయి. పైన పేర్కొన్న రెండు క్లిష్టతరమైన ఆపరేషన్లు చేసిన వైద్య బృందాలను మరియు ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఇలాంటి క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్నాయి కావున పెద్దపల్లి ప్రజలు ఇలాంటి సేవలు ఉపయోగించుకోవాలి అని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 25( వార్త సంధ్య ) :** గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై ఇ.వై టీం నిశాంత్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ రాంరెడ్డి ,ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,డిపిఓ. వీర బుచయ్య,గోదావరిఖని ఏసిపి.రమేష్,ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాజీపేట పురాతన శివాలయం కోనేరు పునఃప్రక్షాళన





**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 25 (వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని ధర్మాజీపేట గ్రామంలో దాదాపు 400 సంవత్సరాల చరిత్ర గల పురాతన శివాలయంలోని కోనేరు శిథిలావస్థకు చేరడంతో గ్రామ యువత ముందుకు వచ్చి పునఃప్రక్షాళన కార్యక్రమం నిర్వహించారు.



పురాతన కట్టడాలను సంరక్షించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వేద సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామ యువకులు, పెద్దలు కలిసి కోనేరు మరియు ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి, చారిత్రక సంపదను కాపాడేందుకు తమ బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వేద సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుతారి సందీప్ మాట్లాడుతూ యువత ఇలాగే ముందుకు వచ్చి ప్రాచీన కట్టడాలు, మన సంస్కృతిని సంరక్షిస్తూ గ్రామ అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సహకరించిన వేద సేవా ఫౌండేషన్ సభ్యులను గ్రామ పెద్దలు, యువకులు, శివాలయం కమిటీ సభ్యులు సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7వ, 8వ వార్డు కౌన్సిలర్లు, గ్రామ పండితులు, శివాలయం కమిటీ సభ్యులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి లోకి ఉద్యమ కళాకారుడు మద్దికుంట రాజు చేరిక



**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 25(వార్త సంధ్య ) సిద్దిపేట జిల్లా :** దుబ్బాక నియోజకవర్గానికి చెందిన తెలంగాణ జాగృతి నాయకులు చెక్కపల్లి మహేష్ తరఫున టీఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు, ఉద్యమ కళాకారుడు మద్దికుంట రాజు తెలంగాణ జాగృతి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మద్దికుంట రాజు మాట్లాడుతూ, 20 ఏళ్ల గులాబి దళం ప్రయాణానికి గుడ్‌బై చెబుతున్నానని తెలిపారు. పార్టీ కోసం ఎంతో కష్టపడ్డా గుర్తింపు రాలేదని, ఇకపై తెలంగాణ జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. యువత మేల్కొని కొత్త తరానికి మార్గదర్శకులవ్వాలని పిలుపునిచ్చారు.కవిత స్పందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఆర్గనైజేషన్‌ను బలోపేతం చేయాలని సూచించారు.

# తొలిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

### అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



**భద్రాద్రి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (వార్త సంధ్య) :** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల తొలి రోజు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించబడినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ డి. వేణుగోపాల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించబడినట్లు తెలిపారు . ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, పాల్వంచ లోని పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. ప్రశ్నాపత్రాల భద్రతా పంపిణీ విధానం, అభ్యర్థుల తనిఖీ ప్రక్రియ, ఇన్విజిలేషన్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ తదితర అంశాలను సమీక్షించి, పరీక్షలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. జనరల్, వొకేషనల్ విభాగాలు కలిపి మొత్తం 9,685 విద్యార్థులు ఉండగా , అందులో 9,210 మంది పరీక్షలకు హాజరయ్యారని వెల్లడించారు. జనరల్ విభాగంలో 7,973 మందికి విద్యార్థులు ఉండగా , 7,683 మంది హాజరయ్యారు. వొకేషనల్ విభాగంలో 1,712 మంది ఉండగా, 1,527 మంది హాజరయ్యారు. మొత్తం 475 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అన్ని మౌలిక వసతులు సమృద్ధిగా కల్పించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. తదుపరి రోజుల్లో నిర్వహించనున్న పరీక్షలు కూడా ఇదే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

### డయల్ 100 నకు ఫోన్ రాగానే

### త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి

### నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్త సంధ్య) :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను



ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరైవ్ అలైవ్ -2026 రెండో విడతలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డుల పోటీలో సీతంపేట గ్రామం ఎంపిక జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (వార్త సంధ్య) :** జాతీయ పంచాయతీ అవార్డులు 202324 లో భాగంగా పచ్చదనం పరిశుభ్రత విభాగంలో సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామం ఎంపిక కావడం జిల్లా అభినందనీయం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో సాధించిన పురోగతికి గుర్తింపుగా ఈ ఎంపిక జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ సీతంపేట గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య చర్యలను సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీలు, ఇంకుడు గుంతలు, ఇంటింటి మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయ సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, బహిరంగ విసర్జనకు చేయరాదు అని గ్రామస్థులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, చెత్త వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీలు ఎక్కడా మూసుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని, ఇంకుడు గుంతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పురుషులు, మహిళలకు వేర్వేరు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పచ్చదనం విస్తరించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలు పెంచి ప్రతి వీధిలో, ఖాళీ ప్రదేశాలలో, పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో సీతంపేట గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామ లైబ్రరీలో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీల వెంట ఉన్న గుంటలను సరిచేయడానికి అవసరమైన రోలర్‌ను అందజేస్తామని హామీ ఇచ్చారు. బయోచార్ తయారీ చేసి వచ్చిన బొగ్గుని డ్రైనేజీలలో చల్లడం ద్వారా డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంటాయి అని ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్వరలో జాతీయ స్థాయి పరిశీలన బృందం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పరిరక్షణ, మౌలిక సదుపాయాల సంరక్షణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, శిక్షణ డి పి ఓ అనూష, ఎంపీడీవో అనురాధ, ఎంపీఓ శ్రీనివాస్, డిఎల్పిఓ ప్రభాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 25(వార్త సంధ్య ) సిద్దిపేట జిల్లా :** మిరుదొడ్డి మండలం లక్ష్మీనగరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంద అనూష లక్ష్మారెడ్డి, పబ్బతి స్వప్న భూపాల్ రెడ్డి, ఆకుల హారిక రాజు, వల్లపు రెడ్డి సరస్వతి చంద్ర రెడ్డి వారు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.



లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , అలాగే చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటోంది. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మిరుదొడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ హాస్పిటల్స్ ఘనంగా ప్రారంభం



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 25:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్‌గూడ కమాన్ దగ్గర ఆయుష్మాన్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్స్ పి జగదీశ్వర్ రెడ్డి,డి సునీల్ కుమార్ రెడ్డి, డాక్టర్ వ్యాస్,బీర మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... అల్మాస్‌గూడ ప్రజలందరికీ ఆయుష్మాన్ హాస్పిటల్స్ అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ హాస్పిటల్లో 50 పడకల సౌకర్యంతో పాటు మహిళలు, పిల్లలు అన్ని వయస్సుల వారికి వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయన్నారు. గైనిక్ స్పెషలిస్ట్, న్యూరో స్పెషలిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ పలు రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,స్థానిక ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలకలం రేపిన కల్తీ పాలు

**రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలుకల్తీపాలపై**

**ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు**

పాల నమూనాలను సేకరించి ల్యాబ్స్‌కు తరలింపు, ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన బాదం పాల ప్యాకెట్లను సైతం గుర్తించిన అధికారులు.

రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాల విక్రయ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పాల కేంద్రాలపై అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. రాజమండ్రి కల్తీ పాల ఘటన మరెక్కడా పునరావృతం కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత స్థాయిలో ముమ్మర తనిఖీలను చేపట్టారు.మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్, చిలకలపూడి సెంటర్‌లోని పాల కేంద్రాలలోని పాలను తనిఖీ చేశారు అనంతరం మచిలీపట్నంలో చిలకలపూడి ప్రాంతంలో ఎస్.ఎస్. మిల్క్, జిల్లా పరిషత్ కృష్ణవేణి మిల్క్ డైరీ పాల కేంద్రాల నుంచి పాల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపారు. ఎమ్మార్పీ, మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ లేని, అత్యధిక కాలం ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన బాదం పాల ప్యాకెట్లను సైతం అధికారులు గుర్తించారు.

**అనంతపురంలో సైతం తనిఖీలు:** అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో పాలు విక్రయ కేంద్రాలపై విజిలెన్స్, ఆహార భద్రత అధికారులు తనిఖీలను చేపట్టారు. నగరంలోని శ్రీ కంఠం కూడలి, శారద నగర్, రాంనగర్ సమీపంలోని శ్రీనగర్ కాలనీ కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు సమీపంలో రోడ్డు పక్కన పాలు విక్రయిస్తున్న వ్యాపారుల వద్ద తనిఖీలు చేశారు. ఆహార భద్రత అధికారులతో పాటు విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.అదే విధంగా కళ్యాణదుర్గం రోడ్డు సమీపంలో పాలలో ఉప్పు కలిసినట్లు ప్రాథమికంగా నిర్ధారించామని ఆహార భద్రత అధికారిని తస్లీమా తెలిపారు. అన్ని ప్రాంతాల్లో పాలను తనిఖీలు చేసి శాంపిల్స్ పరీక్షా కేంద్రాలకు తరలిస్తామన్నారు. ఎటువంటి కల్తీ ఉన్నట్లు తేలిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు సమీపాల్లో అపరిశుభ్ర ప్రాంతాల్లో పాలను విక్రయించకూడదని అధికారులకు వ్యాపారులకు సూచించారు."ఆహార భద్రత కమిషనర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి పాల విక్రయ కేంద్రాలపై తనిఖీలను నిర్వహించాం. అన్ని ప్రాంతాల్లో పాలను తనిఖీలు చేసి శాంపిల్స్ పరీక్షా కేంద్రాలకు తరలిస్తాం. ఎటువంటి కల్తీ ఉన్నట్లు తేలినా సరే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. రోడ్డు సమీపంలో, అపరిశుభ్ర ప్రాంతాల్లో పాలను విక్రయించకూడదని వ్యాపారులకు సూచించాం.



**స్వచ్ఛమైన పాలనే విక్రయించాలి:** రాజమండ్రిలో పాల కల్తీ వల్ల మృతి చెందిన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించటంతో అనంతపురం జిల్లాలో అధికారులు ఉదయమే ఆయా పాల అమ్మకపు కేంద్రాల వద్ద ముమ్మరంగా తనిఖీలను విస్తృతంగా చేపట్టారు. ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని, కల్తీ లేని పాలను ప్రజలకు విక్రయించేలా చూడాలని పాల వ్యాపారులతో అధికారులు పేర్కొన్నారు.

**విజయవాడలో సైతం:ల**

విజయవాడలోని పాల బూత్‌లపై ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక అధికారులు దాడులు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక అధికారులు మాట్లాడారు. విజయవాడలోని 6 పాల బూత్‌లపై తనిఖీలు చేశామని అధికారులు తెలిపారు. 6 పాల బూత్‌ల నుంచి పాల శాంపిల్స్ సేకరించామన్నారు. లేబరేటరీ నుంచి మూడు రోజుల్లో రిజల్ట్ వస్తుందని తెలిపారు. పాలు కల్తీ చేసినట్టు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్లాస్టిక్ కానీ, అల్యూమినియం డబ్బాల్లో కానీ పాలను నిల్వ చేయవద్దు. కేవలం స్టెయిన్లెస్ స్టీల్ క్యాన్లలో మాత్రమే పాలను నిల్వ చేయాలని అధికారులు సూచించారు.అయితే ఫుడ్ సేఫ్టీ కమిషనర్, కలెక్టర్ ఆదేశాలతో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం దాడులు నిర్వహిస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పాలలో కల్తీ చేస్తే మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉందని తెలిపారు. పాల కల్తీ మామూలు నేరం కాదు మర్డర్ చేసిన నేరం కన్నా పెద్ద నేరంగా పరిగణించబడుతుందన్నారు. కృష్ణలంక సెంటర్, వన్ టౌన్, పంట కాలవ రోడ్డు, కరెన్సీ నగర్, ప్రసాదంపాడు ప్రాంతాలలో లూజ్ మిల్క్ అమ్మే వారిపై దాడులు నిర్వహించామని అధికారులు వెల్లడించారు.

**నిర్లక్ష్యం వద్దు:** ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ రోజు ఉదయం శ్రీకాకుళం, రాజమహేంద్రవరం ఘటనపై సమీక్ష నిర్వహించిన సీఎం, ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# ఛత్రపతి కాలనీలో తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి ఘన సన్మానం



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 25:** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఛత్రపతి కాలనీలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని కాలనీవాసులు ఆత్మీయంగా సన్మానించి తమ కృతజ్ఞతాభిమానాలను తెలియజేశారు. కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ చూపిన నాయకుడిగా ఆయనను ప్రశంసించారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి పనులు వేగవంతంగా పూర్తి కావడంతో కాలనీ రూపురేఖలు మారాయని కాలనీవాసులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని స్పందించడం ఆయన ప్రత్యేకత అని, ప్రజల మధ్యే ఉండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే తనకు ప్రధాన బలం అని, ఛత్రపతి కాలనీ అభివృద్ధికి భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రకాష్ శర్మ, సంక్షేమ సంఘం సభ్యులు సత్యం గౌడ్ , పుల్లారెడ్డి, నాగరాజు, శేషగిరి రావు, రాజేంద్ర రెడ్డి, సత్యం, రాజు,హరికృష్ణ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం లో నెలకొన్న సమస్యల పై పరిష్కారం చూపించండి

**సర్పంచ్ ఉపసర్పంచు లకు వినతి పత్రం**




**లక్ష్మీదేవిపల్లి మండలం, ఫిబ్రవరి 25 (వార్తా సంధ్య) :** లక్ష్మీదేవి పల్లి మండలం యమచంద్రపురం పంచాయతీలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారు, ఉప సర్పంచ్ గారు మరియు వార్డు సభ్యుల అధ్యక్షతన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామ సభలో వార్డు తో పాటు ఇతర వార్డులలో ఉన్న పలు సమస్యలను గ్రామ పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రం సమర్పించిన గ్రామ యువత. వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సంబంధించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, డ్రైనేజ్, రహదారులు తదితర అంశాలపై చర్చించారు. మిషన్ భగీరథం పైపులైను లీకేజీకి గురై ఎల్లప్పుడూ నీరు రోడ్డుపై నిలువ ఉంటుందని ఆవేదం వ్యక్తం చేశారు. ఇంకా కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తే గ్రామం కొంచెం వెలుతురుగా కనిపిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత సైతం చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడం విశేషం. గ్రామాభివృద్ధికి యువత సహకారం ఎంతో అవసరమని సభలో పలువురు అభిప్రాయపడ్డారు.

# కామ్రేడ్ నల్ల కన్ను ఘన నివాళి "



**వార్త సంధ్య ప్రతినిధి కళ్యాణదుర్గం :** మండల కేంద్రమైన కుందుర్పి పట్టణంలో పట్టణ శాఖ కార్యదర్శి మధు ఆధ్వర్యంలో కామ్రేడ్ నల్ల కను ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ హరిదాసులు యువ నాయకులు కామ్రేడ్ రఘువీరా, శ్యాముల్ ,మధు మాట్లాడుతూ.. కా. నల్లకన్ను తమిళనాడులో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు. ఆయన వ్యక్తిత్వం స్ఫూర్తిదాయకమైనది. ఆయన కమ్యూనిస్టు నైతిక విలువలకు నిలువుటద్దం. భారత కమ్యూనిస్టు పార్టీ, తమిళనాడు రాష్ట్ర పూర్వ కార్యదర్శి. నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ మొదలుకొని అన్ని రాజకీయ పార్టీల నేతలు ఆయనకు ఎదురొచ్చి నమస్కరిస్తారు. కా. నల్లకన్ను 101 ఏళ్ళ వయస్సును పూర్తి చేసుకుని, శత జన్మదిన వేడుకను, భారత కమ్యూనిస్టు పార్టీ శత వ్యవస్థాపక దినోత్సవంతో కలిపి జరుపుకున్న ధన్యజీవి. దిగువ మధ్య తరగతి కుటుంబం నివసించే ఇంట్లో నివసిస్తూ, సాధారణమైన జీవితాన్ని గడిపారు. కా. నల్లకన్ను జీవితం కమ్యూనిస్టులకే కాదు, నైతిక విలువలతో జీవించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. కా. నల్లకన్ను జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు కలేష్, మారుతి ,విజయ్ కుమార్, అనిల్ ,నీటిపారుదల పాలకమండలి సభ్యులు హనుమంతరాయుడు, ప్రజానాట్యమండలి కళాకారుడు ఎస్బి ప్రవీణ్, రమేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొని జోహార్ జోహార్ కామ్రేడ్ నల్లకన్ను అని నివాళులు అర్పించారు.

# స్మార్ట్‌ఫోన్‌లోనే ఆర్టీసీ బస్‌పాస్‌లు, టికెట్‌లు

**ఇకపై బస్ పాసుల కోసం గంటలు తరబడి వేచి ఉండటం అవసరం లేదు**

**మీ టికెట్ మొబైల్ యాప్‌తో డిజిటల్ ప్రత్యేక సేవలు**

**బస్సులో క్యూఆర్ కోడ్ చూపిస్తే చాలు!**

సాంకేతికతతో పాటు మనషి జీవనశైలిలో అనేక మార్పులు వస్తున్నాయి. ఒక మంచి ప్రయాణం ప్రశాంతంగా మొదలవ్వాలంటే సరైన ప్రణాళిక అవసరం. ఒకప్పుడు బస్సు టికెట్ కావాలంటే బస్టాండ్‌కు వెళ్లి గంటల తరబడి వేయిట్ చేయడం, క్యూలైన్లలో నిలబడటం ఒక పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు డిజిటల్ తెలంగాణ పుణ్యమా అని మెల్లిగా అన్ని సమస్యలు తగ్గుతూ వస్తున్నాయి. రాష్ట్రంలో మన ఎక్కడ ఉన్న మన చేతిలో స్మార్ఫోన్ ఉంటే చాలు. దాని ద్వారా కేవలం నిమిషాల్లో బస్సు టికెట్ బుక్ చేసుకునే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

**మీ టికెట్ మొబైల్ యాప్ బుకింగ్ :** తెలంగాణ ఆర్టీసీ తాజాగా స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా బస్ టికెట్లు, బస్‌పాస్‌లు తీసుకునే అవకాశాన్ని ప్రయాణికులకు అందించింది. మీ టికెట్ మొబైల్ యాప్‌తో ఈ కొత్త డిజిటల్ విధానాన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, మీ సేవ కమిషనర్ రవికిరణ్‌లతో కలిసి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో ప్రారంభించారు. అంతేకాదు దూరప్రాంతాలకు వెళ్లి ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను సైతం ఈ యాప్‌లోకి ఆర్టీసీ తీసుకువచ్చింది.

**బస్సులో క్యూఆర్ కోడ్ చూపిస్తే చాలు :** ప్రస్తుతం ఆర్టీసీ 1,710 బస్సులు ఆన్‌లైన్ రిజర్వేషన్ పరిధిలో ఉన్నాయి. అయితే ఈ బస్సుల్లో సగటున రోజుకు 13 వేల మంది బెంగుళూరు, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, ఆదిలాబాద్, ఖమ్మం, మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ ప్రాంతాలకు ముందస్తు రిజర్వేషన్ చేయించుకుంటున్నారు. అలానే ఈ యాప్ నుంచి కూడా టికెట్లు తీసుకోవచ్చు. డిజిటల్ టికెట్ బుక్ చేసుకున్న తర్వాత క్యూఆర్ కోడ్ చూపిస్తే సరిపోతుంది. దీంతో ప్రయాణికుల శ్రమ ఎంతో ఆదా చేస్తోంది. మారుతున్న సాంకేతికత, రవాణా రంగాల కలయికతో సామాన్య ప్రయాణికుడి జీవితం ఎంత సులభంగా మారిందనే దానికి స్మార్ట్‌ఫోన్ టికెటింగ్ విధానాన్ని చూసి తెలుసుకోవచ్చు.

**డిజిటల్‌గా ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు :** ప్రస్తుతం గేటర్ హైదరాబాద్ జోన్‌లో ఎక్స్‌ప్రెస్, మెట్రోడీలక్స్, గ్రీన్ మెట్రో లగ్జరీ, ఆర్డినరీ, పుష్పక్ ఏసీ పాస్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ సేవల వల్ల ఇప్పుడిక బస్‌పాస్ కౌంటర్‌ల వద్దకు వెళ్లాల్సిన అవసరముండదు. అయితే మీ టికెట్ యాప్‌తో మొత్తం ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లను డిజిటల్ రూపంలో కొత్తగా ప్రవేశపెట్టింది. ఇందులో రెన్యువల్ చేసుకోవచ్చు. ఇకపై జేబులో పాస్ తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. టీ-24 టికెట్ తీసుకుని హైదరాబాద్ అంత తిరిగివారు. కానీ ఇప్పుడు అది కూడా యాప్‌లోనే తీసుకోవచ్చు. ఫాన్‌లో యాక్టివేట్ చేసుకున్నప్పటి నుంచి 24 గంటలు ప్రయాణం చేయొచ్చు.

**స్మార్ట్‌ఫోన్ వల్ల కలిగే ప్రయోజనాలు :**

బస్టాండ్‌కు వెళ్లి క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా టికెట్ బుక్ చేసుకోవచ్చు.

పండుగలు, సెలవు రోజుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని బయటపడన అవసరం లేదు.

అక్కడికి వెళ్లి చిల్లర కోసం ఇబ్బంది పడన అవసరం లేదు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సులభంగా చెల్లించవచ్చు.

యాప్ ద్వారా బుక్ చేసుకున్నప్పుడు అప్పుడప్పుడు రాయితీలు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు కూడా వస్తాయి.

**ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలంటే :**

ముందుగా మీ మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి.

మీరు ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారో? దానిపై క్లిక్ చేయండి.

బస్ పాస్ కావాలనుకుంటే టీజీఆర్టీసీ పై క్లిక్ చేయండి

ఆ తర్వాత స్క్రీన్‌పై వన్‌డే పాస్, ఆర్టినరీ పాస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్‌లు ఇలా అప్షన్స్ కనిపిస్తాయి.

దానిలో వన్‌డే పాస్ క్లిక్ చేయగానే జెనడర్ సెలక్ట్ చేసుకుని మీ పేరు, వయసు ఎంట్రీ చేయాలి.

ఫోన్ పే, గూగుల్ ప్లే ద్వారా పేమెంట్ చేస్తే చాలు స్కానర్ అందుబాటులోకి వస్తుంది.

మీ బస్ ఎక్కినప్పుడు ఆ క్యూఆర్ కోడ్‌ని చూపిస్తే చాలు.

# శ్రీకాకుళంలో కలవరపెడుతున్న డయేరియా

**3 రోజుల్లో 76 కేసులు నమోదు**

**శ్రీకాకుళం నగరపాలకసంస్థ పరిధిలో**

**ప్రబలుతోన్న డయేరియా కేసులు**

**దమ్మలవీధి, మంగువారితోట, కాకివీధి,**

**గుడివీధిలో ఇంటింటా కొనసాగుతున్న సర్వే**

**మెరుగైన పారిశుద్ధ్యం కోసం స్పెషల్ డ్రైవ్**

**నిర్వహించిన కార్పొరేషన్ సిబ్బంది**

శ్రీకాకుళం జిల్లాలో డయేరియా ప్రబలుతోంది. గడిచిన 3 రోజుల్లో 76 కేసులు నమోదయ్యాయి. శ్రీకాకుళం నగరంలోని దమ్మలవీధి, గోల్కొండ రేవు, కాకివీధి, మంగువారితోట పరిసర ప్రాంతాల్లో డయేరియా అతిసారం విజృంభిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం 76 మంది ఆసుపత్రుల పాలయ్యారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరిది అనుమానాస్పద మృతిగా అధికారులు చెప్తున్నారు. మృతుడి కుటుంబానికి సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే శంకర్ రూ.10 లక్షల పరిహారం అందజేశారు. దీంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. మరోపక్క అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బాధితులకు జీజీహెచ్, జెమ్స్, కిమ్స్ ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ఇంటింటా సర్వేలో భాగంగా స్వల్ప లక్షణాలతో బాధపడేవారిని గుర్తించి వారికి స్థానికంగానే వైద్య శిబిరాల్లో సేవలందిస్తున్నారు.

**ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వహించొద్దు:** ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్లక్ష్యం వహించొద్దని సీఎం చంద్రబాబు



అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లాలో డయేరియాపై సమీక్ష నిర్వహించారు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. శ్రీకాకుళంలో చికిత్స పొందుతున్న ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఒకరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారని అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న మరొకరికి డయాలసిస్ అందిస్తున్నామన్నారు. వీరిద్దరి వైద్య చికిత్సపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోదవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

**పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి:** శ్రీకాకుళంలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు.డయేరియాతో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరామర్శించారు. అలాగే డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే హుటాహుటిన మంగళవారం రాత్రి శ్రీకాకుళం చేరుకున్నారు. వచ్చిన వెంటనే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

**బాధితులు కోలుకుంటున్నారు:** అనంతరం ఈ ఘటనలో మృతి చెందిన సురేష్ కుటుంబసభ్యులకు కలిసి ఓదార్చారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. దమ్మలవీధి, మంగువారితోట, కాకివీధి, గుడివీధిలో ఇంటింటా సర్వే చేయించామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇప్పుడిప్పుడే బాధితులు కోలుకుంటున్నారని ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.

**ట్యాంకులు క్లీన్:** అతిసార వ్యాధి నివారణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులను నిరంతరం క్లీనింగ్ చేస్తున్నామని, నిరంతరం పర్యవేక్షణ, సర్వే చేయడం, వ్యక్తిగత శుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జల్ జీవన్ ద్వారా సురక్షితనీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు శాసన మండలిలో ఈ విషయమై ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. నిర్వహణ చేయడంలో లోపం వల్లే డయేరియా ప్రబలుతోందన్న విపక్ష నేత బొత్స సత్యనారాయణ భవిష్యత్తులో అతిసార వ్యాధి వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అతిసార వ్యాధికి నీటి కలుషితమే ప్రధాన కారణమన్న మంత్రి, గతంలో గ్రామాల్లో నిధుల్లేక నీటి ట్యాంకులు శుభ్రం చేయలేదని, నిర్వహణ లోపించడంవల్లే వ్యాధి ప్రబలిందన్నారు. నీరు కలుషితం కాకుండా ప్రత్యేకంగా నిర్వహణ చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**5 నిమిషాలు లేటైనా ఎంట్రీ**

**రాష్ట్రంలో ఇవాళ్టి నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు**

**ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు**

**పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతి**

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు తొలిరోజు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. ఇవాళ్టి నుంచి మార్చి 18వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. మొదటి, రెండో ఏదాదికి కలిపి మొత్తం 9,97,075 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. ఇందుకు సంబంధించి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 1,495 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలను చేపట్టారు. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని 5 నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతికల్పించారు. వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై అధికారులు దృష్టిసారించారు.

**మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు :** పరీక్షల్లో ఎవరైనా కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొనున్నట్టు ఇంటర్‌బోర్డు ప్రకటించింది. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్ష రాసేందుకు అనుమతించనున్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రలను మూసివేయాలని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష రాయాలని కోరింది. ఇంటర్మీడియట్ జవాబుపత్రాల మూల్యాంకనం వచ్చేనెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఆ రోజు నుంచి సంస్కృతం పరీక్ష మూల్యాంకనం మొదలవుతుంది. అనంతర 3 విడతల్లో మిగిలిన సబ్జెక్టుల సమాధాన పత్రాలను దిద్దే ప్రక్రియ కొనసాగుతుంది.

**ఇంటర్ పరీక్షల విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత సేవలు :** మరోవైపు ఇంటర్ విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ తగిన బస్సులను అందుబాటులోకి ఉంచింది. పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బందికలగకుండా వీలైనన్నీ బస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల రోజుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చన్నారు.

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు









అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.

**1 / 5**

ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.

**2 / 5**

నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు నులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.


**3 / 5**

అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.

**4 / 5**

అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

**1 / 5**

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

**2 / 5**

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

**3 / 5**

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

**4 / 5**

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.

**1 / 6**

గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.

**2 / 6**

డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.

**3 / 6**

మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.

**4 / 6**

ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.

**5 / 6**

ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..

**ఈ వివరాలను తెలుసుకోండి..**

వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

**వెల్లుల్లి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..**

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# నెమ్మదించిన కీలక రంగాలు..

**నవంబర్‌లో 1.8 శాతంగా నమోదు కీలక రంగాలు మళ్లీ నెమ్మదించాయి.**

**క్రూడాయిల్, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, విద్యుత్ రంగాల్లో నెలకొన్న నిస్తేజం కారణంగా గత నెలకుగాను కీలక రంగాల్లో వృద్ధి 1.8 శాతానికి పరిమితమైంది.**

**నెమ్మదించిన కీలక రంగాలు.. నవంబర్‌లో 1.8 శాతంగా నమోదు**



న్యూఢిల్లీ, డిసెంబర్ 22 : కీలక రంగాలు మళ్లీ నెమ్మదించాయి. క్రూడాయిల్, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, విద్యుత్ రంగాల్లో నెలకొన్న నిస్తేజం కారణంగా గత నెలకుగాను కీలక రంగాల్లో వృద్ధి 1.8 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 5.8 శాతం వృద్ధితో పోలిస్తే భారీగా పడిపోయినట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంచేశాయి.కానీ, అక్టోబర్ నెలలో నమోదైన వృద్ధితో పోలిస్తే మాత్రం మెరుగైన వృద్ధిని కనబరిచాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో మైనస్ 0.1 శాతానికి పడిపోయాయి. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలంలో కీలక రంగాల్లో వృద్ధి సగానికి సగం 2.4 శాతానికి పడిపోయాయి. అంతక్రితం ఏడాది ఇది 4.4 శాతంగా నమోదైంది.

# 85 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్

**దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి.**

**బ్లూచిప్ సంస్థలతోపాటు విదేశీ పెట్టుబడులు పుంజుకోవడం,**

**అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ర్యాలీ కారణంగా సూచీలు**

**రికార్డు స్థాయిలో లాభపడ్డాయి.**

**85 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్**




ముంబై, డిసెంబర్ 22 : దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. బ్లూచిప్ సంస్థలతోపాటు విదేశీ పెట్టుబడులు పుంజుకోవడం, అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ర్యాలీ కారణంగా సూచీలు రికార్డు స్థాయిలో లాభపడ్డాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు మరోసారి వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ తిరిగి 85 వేల పైకి, నిఫ్టీ 26,100 పాయింట్లను అధిగమించింది.మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 638.12 పాయింట్లు అందుకొని 85,567.48 పాయింట్లకు చేరుకోగా, నిఫ్టీ 206 పాయింట్లు ఎగబాకి 26,172.40 వద్ద నిలిచింది. సూచీల్లో ట్రెంట్ 3.56 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటై ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్‌లు మూడు శాతం వరకు బలపడ్డాయి. అలాగే భారతీ ఎయిర్‌టెల్, భరత్ ఎలక్ట్రానిక్స్, టాటా మోటర్స్, రిలయన్స్, మారుతి షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. కానీ, ఎస్బీఐ, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్అండ్‌టీ, టైటాన్ షేర్లు నష్టపోయాయి.

# ఒక్కటి చాలు..

**రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది.**

**ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది.**

**వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే!**

**ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే!**

**ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది.**




రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది. ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది. వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే! ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే! ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది.'మోమ్యాక్స్-1 వరల్డ్' పేరుతో వచ్చిన ఈ ఆల్ ఇన్ వన్ వరల్డ్ ట్రావెల్ అడాప్టర్.. ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలను కవర్ చేస్తుంది. మీ ప్రయాణ సమయంలో ప్లగ్‌లను మార్చడంలో ఉండే అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతుంది. ఇందులో జపాన్, అమెరికా, ఆఫ్రికా ఖండం (ఏయూ), యూరోపియన్ యూనియన్ దేశాలు, ఇంగ్లాండ్ దేశాల్లో పనిచేసే యూనివర్సల్ అవుట్‌లెట్ ఉంటుంది. కాబట్టి, ఆయా దేశాల్లోని ప్లగ్ పాయింట్లకు అనుగుణంగా దీన్ని వాడుకోవచ్చు.ఇందులో మూడు యూఎస్‌బీ సీ, రెండు యూఎస్‌బీ ఏ, పోర్టులతోపాటు 1 ఏసీ అవుట్‌లెట్ ఉంటాయి. 70 వాట్స్ పవర్‌తో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్, పవర్ బ్యాంక్, కెమెరా మొదలైన వాటిని నిమిషాల్లో పూర్తిగా చార్జ్ చేస్తుంది. ఈ పరికరాన్ని ఉపయోగించి ఒకేసారి నాలుగు పరికరాలను చార్జింగ్ చేసుకోవచ్చు. ఐఫోన్ల కోసం ఫాస్ట్ చార్జింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఆపిల్ వాచ్‌తో సహా అన్నిరకాల స్మార్ట్‌వాచ్‌లు, ఐప్యాడ్ వంటి టాబ్లెట్లు, టీడబ్ల్యూఎస్ బడ్స్ వంటివి ఈజీగా చార్జ్ చేస్తుంది. కేవలం 226 గ్రాముల బరువుండే దీనిని ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్లొచ్చు. కాబట్టి, తరచూ ప్రయాణాలు చేసేవారికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. మీ సమయం, డబ్బును కూడా ఆదా చేస్తుంది.

# ఇండస్ట్రీకి షాక్.. అమాంతం పెరిగిన కరెంట్ బిల్లులు

**పరిశ్రమల నెత్తిన విద్యుత్తు బిల్లుల పిడుగు పడింది**

**అక్టోబర్‌దాకా రూ.10వేలు దాటని కరెంట్ బిల్లులు**

**నవంబర్ నుంచి రూ.60 వేలుగా వస్తున్నాయి మరి**

**ఒకటో, రెండో ఇండస్ట్రీలకు కాదు**

**రాష్ట్రంలోని మెజారిటీ పరిశ్రమలదీ ఇదే పరిస్థితి**

**దీంతో యావత్తు తెలంగాణ పారిశ్రామిక రంగం అవాక్కవుతున్నదిప్పుడు**



హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ) : పరిశ్రమల నెత్తిన విద్యుత్తు బిల్లుల పిడుగు పడింది. అక్టోబర్‌దాకా రూ.10వేలు దాటని కరెంట్ బిల్లులు.. నవంబర్ నుంచి రూ.60 వేలుగా వస్తున్నాయి మరి. ఒకటో, రెండో ఇండస్ట్రీలకు కాదు.. రాష్ట్రంలోని మెజారిటీ పరిశ్రమలదీ ఇదే పరిస్థితి. దీంతో యావత్తు తెలంగాణ పారిశ్రామిక రంగం అవాక్కవుతున్నదిప్పుడు. సాఫ్ట్‌వేర్ మార్పు, పవర్ ఫ్యాక్టర్ అన్‌లాకింగ్ చేయడమే ఇందుకు కారణం. ఫలితంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల యాజమాన్యాలు తలలు పట్టుకుంటున్నారు. ఇక పరిశ్రమ నడిచినా.. నడవకపోయినా మీటర్ రీడింగ్ మాత్రం తిరుగుతూనే ఉన్నదని నిర్వాహకులు నెత్తి, నోరు కొట్టుకుంటున్న దుస్థితి. రెండు డిస్కంల పరిధిలో కేవలం ఒక్క నెలలో జారీ అయిన అదనపు విద్యుత్తు బిల్లుల మొత్తం రూ.500 కోట్లకుపైగా ఉంటుందని చెప్తున్నారు. ఇది కొనసాగితే రాష్ట్ర పారిశ్రామిక రంగం కుదేలేనని నిపుణులు హెచ్చరిస్తుండం ఇప్పుడు మిక్కిలి ఆందోళనకరంగా మారింది.ఇదీ సంగతి..చౌటుప్పల్‌లోని ఓ పరిశ్రమ బిల్లు అక్టోబర్‌లో రూ.2,896 మాత్రమే. కానీ నవంబర్‌లో ఏకంగా రూ.30,607 వచ్చింది.గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఓ ఇండస్ట్రీకి అక్టోబర్‌లో రూ.33,681బిల్లు రాగా, నవంబర్‌లో రూ.53,229కి పెరిగింది.చర్లపల్లిలో 291 పరిశ్రమలు హెచ్‌టీ, 1600కుపైగా పరిశ్రమలు ఎల్‌టీ కనెక్షన్లతో నడుస్తున్నాయి. వీటన్నింటి బిల్లులు కలిపినా ఎప్పుడూ రూ.50 కోట్లే ఉండేవి. కానీ ఇప్పుడు రూ.100-150 కోట్లకు ఎగిశాయి.జీడిమెట్లలోని ఓ పరిశ్రమ 50శాతం ఉత్పాదకతతోనే నడుస్తున్నది. అక్టోబర్‌దాకా లక్ష రూపాయల బిల్లే రాగా, నవంబర్‌లో లక్షన్నర వచ్చింది. ఉత్పత్తి మాత్రం ఎక్కడిదక్కడే.అసలేం జరిగింది?విద్యుత్తు మీటర్లలో లాగింగ్, లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌లుంటాయి. లాగింగ్ పవర్ ఫ్యాక్టర్ అంటే కరెంట్ వోల్టేజ్ కంటే తక్కువ ప్రవహించడం. లీడింగ్ పవర్ ఫ్యాక్టర్ అంటే వోల్టేజ్ కంటే ఎక్కువ ప్రవహించడం. ఈ పవర్ ఫ్యాక్టర్ 0.9-1లోపు ఉండాలి. 0.9కు తగ్గితే జరిమానాలు విధించేవారు. అయితే ఇంతకాలం మీటర్లలో లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌ను బ్లాక్‌చేశారు. కానీ ఇప్పుడు తెరిచారు. సాఫ్ట్‌వేర్‌ను మార్చడం, పవర్ ఫ్యాక్టర్‌ను తెరువడంతో మీటర్ రీడింగ్ గిర్రున తిరుగుతున్నది. బిల్లులు అమాంతం పెరిగిపోతున్నాయి. అయితే కొన్నిచోట్ల మళ్లీ కెపాసిటర్లు పెట్టాలని డిస్కం అధికారులు చెప్తున్నారు. ఇందుకు లక్ష, 2 లక్షల రూపాయలదాకా ఖర్చవుతుంది. నిజానికి లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌కున్న లాకింగ్ వ్యవస్థను తొలగించి వినియోగించిన ప్రతి యూనిట్‌కూ బిల్లులు జారీ చేయాలని ఈఆర్సీ ఉత్తర్వులిచ్చింది. అయినా ఎవరూ పట్టించుకోలేదు. మూడు నెలల క్రితం కెపాసిటర్లు పెట్టుకోవాలని డిస్కం అధికారులు ఉత్తర్వులిచ్చారు. కొందరు కెపాసిటర్లు పెట్టుకున్నా బిల్లులు అమాంతం పెరిగాయి.లోటును పూడ్చుకు నేందుకే..రాష్ట్రంలో విద్యుత్తు బిల్లులు పెంచే పరిస్థితి లేదు. పెంచితే వ్యతిరేకత ఎదురయ్యే ప్రమాదమున్నది. జనం, పారిశ్రామికవేత్తలు పెంపును తీవ్రంగా వ్యతిరేకించే అవకాశమున్నది. మరోవైపు డిస్కంల పరిస్థితి బాగాలేదు. అప్పులు, వడ్డీలు చెల్లించలేక సతమతమవుతున్నాయి. ప్రభుత్వ సబ్సిడీ ఏమాత్రం సరిపోవడం లేదు. తీవ్ర ఆర్థిక లోటుతో నడుస్తున్నాయి. దీంతో ఈ నష్టాలు, లోటును పూడ్చుకు నేందుకే ప్రణాళికాబద్ధంగా పరిశ్రమలపై అదనపు భారం మోపుతున్నారని పారిశ్రామికవేత్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నష్టాలను భర్తీచేసే కొత్త ఎత్తుగడగా దీన్ని వారంతా అభివర్ణిస్తున్నారు.బిల్లులను ఉపసంహరించాలి. నవంబర్ నెలలో జారీచేసిన పెరిగిన బిల్లులను ఉపసంహ రించాలి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల సగటు బిల్లులను నవంబర్‌లో జారీచేయాలి. పెనాల్టీలను తొలగించాలి. అధిక బిల్లులను ఎంఎస్ఎంఈ పరిశ్రమలు, ఇండస్ట్రీ వర్గాలు భరించలేకపోతున్నాయి. డీ శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పరిశ్రమలు ఆగినా రీడింగ్ పారిశ్రామికవేత్తలకు మద్దతు లేకపోయినా పర్వాలేదు. కానీ ఇలాంటి ఇబ్బందులు సృష్టిస్తే ఎవరికి చెప్పుకోవాలి. కొత్త కెపాసిటర్లకు లక్ష, రెండు లక్షల రూపాయలను ఎక్కడి నుంచి తేవాలి. ప్రభుత్వం, డిస్కం అధికారులు దీనికో పరిష్కారం చూపిస్తేనే పారిశ్రామిక రంగం ముందుకెళ్తుంది. రవీందర్ రావు, పారిశ్రామికవేత్త, హైదరాబాద్ బెంబేలెత్తుతున్న పారిశ్రామిక వేత్తలుఒక్క నెలలోనే జారీ అయిన అధిక బిల్లులను చూసి పారిశ్రామిక వేత్తలు బెంబేలెత్తిపోతున్నారు. మీటర్ రీడింగ్ ఎందుకు పెరిగిందో.. ? బిల్లులెందుకు అధికంగా వచ్చాయో ..? తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఇదే విషయంపై ఈఆర్సీకి ఫిర్యాదు చేశారు. టీజీఎస్పీడీసీఎల్ అధికారులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ క్రమంలోనే త్వరలోనే సర్కారు పెద్దలను కలిసి ఫిర్యాదుచేసేందుకూ రెడీ అవుతున్నారు. పారిశ్రామిక రంగం సమస్యల్లో ఉంది. ఆర్డర్లు లేక ఇబ్బందులు పడుతున్నాయి. చాలా పరిశ్రమలు 50-60శాతం ఉత్పాదకతతోనే నడుస్తున్నాయి. ఈ తరుణంలో విద్యుత్తు బిల్లుల రూపంలో భారీ ఉపద్రవం వచ్చిపడింది. దీన్నుంచి ఎలా బయటపడాలో తెలియక పారిశ్రామికవేత్తలు సతమతమవుతున్నారు. మొత్తానికి అదనపు బిల్లులను కట్టబోమని పారిశ్రామికవేత్తలంటున్నారు.

## 2025లో గ్లోబల్ సవాళ్లను ఎదురొడ్డి

# వృద్ధి పథంలో భారత్!

**2025లో భారత్? ఎదుర్కొన్న సవాళ్లు**

**పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా టారిఫ్‌లు,**

**రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాలన్న అంతర్జాతీయ ఒత్తిళ్ల**

**వ్యూహాత్మంగా అధిగమించిన భారత్**



2025లో భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా రాణించింది. గ్లోబల్ స్థాయిలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా భారత ఆర్థిక వ్యవస్థ చెక్కుచెదరకుండా నిలబడింది. ఒకవైపు పాకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తతలు, మరోవైపు అమెరికా విధించిన టారిఫ్‌లు, ఇంకోవైపు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించాలంటూ అంతర్జాతీయ ఒత్తిళ్లు వెరసి 2025 సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థకు సవాళ్లను విసిరింది. ఈ మూడు అంశాలు భారత వృద్ధిని ప్రశ్నార్థకం చేస్తాయన్న ఊహాగానాలు వచ్చాయి. గతంలోనూ ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని ఎదుర్కొన్న ఉదంతాలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది లెక్క మారింది. అంతర్జాతీయ సవాళ్లను గత కొన్నేళ్లుగా అమలులో ఉన్న స్థిరమైన విధానాలు, ఆర్థిక నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, మౌలిక వసతులు, తయారీ రంగం, దేశీయ వినియోగ, జీఎస్?టీ 2.0 వంటి సంస్కరణలతో ఎదుర్కొని ఈ ఏడాది భారత్ ఆర్థిక స్థిరత్వాన్ని సాధించి ప్రపంచ యవనికపై తలెత్తుకొని నిలబడింది. ఆర్థిక రంగంలో భారత్ సాధించిన ప్రగతిపై ఈటీవీ భారత్ స్పెషల్ 'ఇయర్ ఎండర్-2025' కథనం.

### అంచనాలకు మించి వృద్ధిరేటు

అమెరికా టారిఫ్‌లు, పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతలు, రష్యా చమురు కొనుగోళ్లపై అంతర్జాతీయ ఒత్తిళ్లు వేళ గ్లోబల్ స్థాయిలో పరిస్థితులు బాగాలేకపోయినా 2025-26 ఆర్థిక సంవత్సరంరెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం వృద్ధిని నమోదు చేసి, ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంది. తద్వారా ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరిచింది. ఈ ఏడాది మొత్తం మీద వృద్ధి రేటు 7 శాతానికి పైగానే ఉంటుందని ఆర్‌బీఐ, ఆర్థిక నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తయారీ, సేవా రంగాలు ఈ వృద్ధికి వెన్నెముకగా నిలుస్తాయన్ని అంచనాలు వెలువడుతున్నాయి.

### భారత్? ఎదుర్కొన్న సవాళ్లు టీ 2.0 సంస్కరణ

అమెరికా విధించిన 50శాతం సుంకాల వల్ల భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఈ క్రమంలో దేశీయంగా ఉత్పత్తుల వినియోగం పెరగాల్సిన అవసరం ఏర్పడిన వేళ జీఎస్?టీ 2.0 పేరుతో పన్ను రేట్ల హేతుబద్ధీకరణకు మోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సంస్కరణలు 2025లో భారత ఆర్థిక వ్యవస్థకు రక్షక కవచంలా నిలిచాయి. జీఎస్?టీ 2.0 సంస్కరణలు భారత ఆర్థిక రంగానికి బహుముఖ ప్రయోజనాలను చేకూర్చాయి. నిత్యావసర, ఎలక్ట్రానిక్ వస్తువులపై పన్ను రేట్లను తగ్గించడం వల్ల వాటి ధరలు దిగివచ్చాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచింది. ముఖ్యంగా పండుగ సీజన్లలో (అక్టోబర్, నవంబర్) రికార్డు స్థాయిలో అమ్మకాలు జరగడానికి ఈ పన్ను తగ్గింపులే కారణంగా చెప్పవచ్చు. 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహించేలా ముడిసరుకులపై పన్నులను క్రమబద్ధీకరించారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం తగ్గింది. ఇది భారతీయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడటానికి సహాయపడింది. పన్నుల విధానంలో పారదర్శకత పెరగడం వల్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగాయి. కంపెనీలు భారతదేశాన్ని సురక్షితమైన స్థిరమైన పన్ను వ్యవస్థ కలిగిన దేశంగా గుర్తించాయి. జీఎస్?టీ ఫైలింగ్ విధానాన్ని సరళతరం చేయడం ద్వారా చిన్న వ్యాపారస్తులపై ఉన్న భారం తగ్గుముఖం పట్టింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి తోడ్పడింది.

### టారిఫ్‌లు విధించినా అమెరికాకు పుంజుకున్న ఎగుమతులు

అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌లు పూర్తిగా అమల్లో ఉన్నప్పటికీ, 2025 నవంబర్ నెలలో అమెరికాకు భారత్ ఎగుమతులు ఆశ్చర్యకరంగా పెరిగాయి. తాజా గణాంకాల ప్రకారం, అక్టోబర్‌లో 6.3 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత్ ఎగుమతులు, నవంబర్‌లో 7.0 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ ప్రకారం, 2025లో ప్రారంభంలో భారత్ అమెరికా మధ్య సుంకాలు పరస్పర 10 శాతం అమల్లో ఉన్నాయి. ఏప్రిల్ నెలలో అమెరికాకు భారత్ ఎగుమతులు 8.4 బిలియన్ డాలర్లుగా ఉండగా, మే నెలలో అవి 8.8 బిలియన్ డాలర్లకు పెరిగాయి. జూన్, జూలై నెలల్లో ఈ వృద్ధి కొంత మందగించింది. ఆగస్టులో అమెరికా టారిఫ్‌లను ఒక్కసారిగా 10 శాతం నుంచి 25 శాతానికి, ఆ తర్వాత 50 శాతానికి పెంచడంతో, భారత్ ఎగుమతులు తీవ్రంగా పడిపోయాయి. ఆగస్టులో అవి 6.8 బిలియన్ డాలర్లకు తగ్గగా, సెప్టెంబర్‌లో 50 శాతం టారిఫ్‌లు పూర్తిగా అమల్లోకి రాగా, ఆ మాసంలో ఎగుమతులు 5.5 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. 2025లో అమెరికాకు భారత్ ఎగుమతుల కనిష్ఠ స్థాయిలో నమోదైంది సెప్టెంబర్‌లోనే కావడం గమనార్హం.అయితే అక్టోబర్, నవంబర్ నెలల్లో మళ్లీ ఎగుమతులు పెరిగాయని వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ ఈటీవీ భారత్‌కు తెలిపారు. ఎలాంటి టారిఫ్ సడలింపులు లేనప్పటికీ, ఈ రెండు నెలల్లో ఎగుమతులు తిరిగి పెరగాయన్నారు. నవంబర్ నెలకు సంబంధించిన గణాంకాలు పూర్తిగా అందుబాటులోకి రాకపోయినా, స్మార్ట్‌ఫోన్లు, ఔషధాలు, పెట్రోలియం ఉత్పత్తులు వంటి టారిఫ్ మినహాయింపు లేదా సుంకాల ప్రభావం తక్కువగా ఉన్న వస్తువుల ఎగుమతులు పెరిగి ఉండొచ్చని ఆయన విశ్లేషించారు.అమెరికా సుంకాలు విధించినా భారత ఎగుమతులు పెరగడంతో ఇండియాకు సానుకూల అంశమని శ్రీవాస్తవ తెలిపారు. ఫలితంగా అమెరికాతో చర్చల్లో భారత్ బలమైన వాదనను వినిపించడానికి అవకాశం లభించిందన్నారు. ముఖ్యంగా, రష్యా నుంచి ముడిచమురు దిగుమతులను భారత్ గణనీయంగా తగ్గించడం ద్వారా, అమెరికా ప్రధాన అభ్యంతరాన్ని గౌరవించిందన్నారు. తద్వారా భారత్ 50 శాతం టారిఫ్‌ను వెంటనే 25 శాతానికి తగ్గించాలని అమెరికాను ఒప్పించడానికి అవకాశం భారత్‌కు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

### భారత వృద్ధికి ఢోకా లేదు: ఆర్థిక నిపుణులు

గ్లోబల్ అనిశ్చితుల వేళ కేంద్రం తీసుకుంటున్న చర్యలు వల్ల భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అత్యంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత వృద్ధిరేటు కొనసాగుతుందని, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటంతో దేశం 'గోల్డిలాక్స్ పరిస్థితి'(అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం నమోదయ్యే పరిస్థితినే గోల్డిలాక్స్ అంటారు)లోకి ప్రవేశించిందని ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మహేంద్ర దేవ్ అన్నారు. ఈ విషయంపై ఆయన ఈటీవీ భారత్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు.ఆర్థిక విధానాల పరంగా కూడా ప్రభుత్వం వృద్ధికి అనుకూలంగా పలు చర్యలు తీసుకుందని తెలిపారు. మూలధన వ్యయం గణనీయంగా పెరిగిందని, బడ్జెట్‌లో మూలధన వ్యయం వాటా సుమారు 12 శాతం నుంచి 22 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. సడలించిన ద్రవ్య విధానం (మానిటరీ పాలసీ)తో పాటు పెరిగిన ప్రభుత్వ ఖర్చులు కూడా వృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా ద్రవ్యోల్బణాన్ని కూడా నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తం మీద దేశ మాక్రో ఆర్థిక పరిస్థితి బలంగా ఉందని, కొన్ని గ్లోబల్ అనుశ్చితులు ఉన్నప్పటికీ రాబోయే సంవత్సరాల్లో కూడా భారత్ ఇదే వృద్ధిని కొనసాగించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.'దేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుతం సురక్షిత స్థాయిలో ఉంది. ద్రవ్యోల్బణం కూడా తక్కువగా ఉండటం ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాల ప్రకారం, ఈ ఏడాది ద్రవ్యోల్బణం సుమారు 2 శాతం వద్ద ఉండే అవకాశం ఉంది. దీనివల్లే గత ఆరు నెలల్లో రిపో రేటును మొత్తం 1.25 శాతం మేర తగ్గించడానికి అవకాశం లభించింది. ఈ వడ్డీ రేట్ల తగ్గింపు పెట్టుబడులకు, వినియోగానికి ఊతమిస్తూ ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది' ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్, ప్రొఫెసర్ మహేంద్ర దేవ్ ఈటీవీ భారత్‌తో తెలిపారు.ఇదే అంశంపై నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్ కూడా ఈటీవీ భారత్‌తో మాట్లాడారు. మాట్లాడుతూ, ట్రంప్ సంకాలు సహా అన్ని భౌగోళిక రాజకీయ అనిశ్చితులను భారత్ సమర్థంగా ఎదుర్కొందని అన్నారు. ఈ ఏడాది మొదటి రెండు త్రైమాసికాల్లో ఆర్థిక వృద్ధి 8 శాతం స్థాయిలో ఉండటంతో, రెండో అర్ధభాగంలో వృద్ధి రేటు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. అయినప్పటికీ, మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి 7 శాతం మించుతుందని రాజీవ్ కూమార్ స్పష్టం చేశారు. దేశం ప్రస్తుతం సరైన దారిలోనే సాగుతోందని, మౌలిక వసతుల రంగంలో భారీగా జరిగిన అభివృద్ధి కార్పొరేట్లకే కాకుండా మొత్తం ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరంగా మారిందన్నారు. ఇదే విధంగా విధాన స్థిరత్వం కొనసాగితే, రాబోయే కొన్ని సంవత్సరాల పాటు కూడా భారత ఆర్థిక వ్యవస్థ ఇదే వృద్ధి పథంలో కొనసాగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఎగుమతుల్లో వృద్ధి, దేశీయంగా డిమాండ్అమెరికా టారిఫ్‌ల వల్ల అమెరికా మార్కెట్‌లో భారత్ కొంత ఎగుమతి వాటాను కోల్పోతున్నప్పటికీ, ఇతర దేశాలకు ఎగుమతులు పెరుగుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏప్రిల్ నుంచి నవంబర్ 2025 వరకు భారత్ మొత్తం ఎగుమతులు 562 బిలియన్ డాలర్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 533 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఈ ఏడాది 5.43 శాతం వృద్ధి నమోదైంది. ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ ఎగుమతులు పెరగడం ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా భావిస్తున్నారు.జీఎస్?టీ రేట్ల సరళీకరణతో ధరలు అందుబాటులోకి రావడం వల్ల దేశీయంగా వినియోగం పెరిగింది. ఈ పరిణామం దేశీయ ఆర్థిక వృద్ధికి దోహదపడిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్?బీఐ) అభిప్రాయపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోంగా ఇంకా బలంగా కొనసాగుతుండగా, పట్టణ ప్రాంతాల్లో క్రమంగా పుంజుకుంటోందని ఆర్బీఐ అంచనా వేస్తోంది. ఇదే అంశంపై డిసెంబర్ 5న విడుదల చేసిన ద్రవ్య విధాన సమీక్ష ప్రకటనలో ఆర్?బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో పెట్టుబడుల కార్యకలాపాలు ఆరోగ్యకరంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు ఊపందుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఇది పరిశ్రమల రంగానికి బలమైన సంకేతమని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.గ్లోబల్ స్థాయిలో నెలకొన్న అనిశ్చితులు ఆర్థిక అంచనాలపై కొంత ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆర్?బీఐ హెచ్చరించింది. అదే సమయంలో, వివిధ దేశాలతో కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాలు పూర్తయితే ఆర్థిక



# ఆ సంఘటన నన్ను ఎంతగానో గాయపరిచింది..

తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస విజయాలతో దూసుకుపోతుంది యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. బ్లాక్ బస్టర్ హిట్ 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో జరిగిన ఒక సంఘటన తనను ఎంతగా కలచివేసిందో ఆమె వివరించారు. 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో సెట్స్‌లో ఒక మేకపిల్ల ఉండేదని, దానితో తాను ఎంతో ఇష్టంగా ఆడుకునేదాన్ని అని అనుపమ తెలిపారు. "ఆ మేకపిల్లతో గడపడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చేది. అయితే ఒకరోజు షూటింగ్ గ్యాప్‌లో మాకు మటన్ బిర్యానీ వడ్డించారు. నేను తింటున్న సమయంలో నా అసిస్టెంట్ నా దగ్గరకు వచ్చి నవ్వుతూ.. 'మేడం, మీరు ఇప్పుడు తింటున్నది మీరు ఇందాక ఆడుకున్న మేకపిల్లనే' అని చెప్పాడు" అంటూ ఆనాటి చేదు జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు. అసిస్టెంట్ చెప్పిన మాట వినగానే తాను ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానని, వెంటనే వాంతులు చేసుకున్నానని అనుపమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘటన తనను ఎంతగా గాయపరిచిందంటే.. అప్పటి నుంచి తాను మటన్ ముట్టుకోవడమే మానేశానని తెలిపారు. దాదాపు కార్తికేయ-2 సమయం నుంచి ఇప్పటి వరకు మటన్ జోలికి వెళ్ళలేదని, అయితే ఇటీవల కాలంలోనే మళ్ళీ నెమ్మదిగా తినడం ప్రారంభించానని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న వారంతా.. మూగజీవాల పట్ల ఆమెకు ఉన్న ప్రేమే ఆమెను అన్ని ఏళ్లపాటు మటన్‌కు దూరంగా ఉంచిందని, అనుపమ సున్నిత మనస్తత్వాన్ని మెచ్చుకుంటున్నారు. ఇక అనుపమ సినిమాల విషయానికొస్తే.. ఇటీవల 'లాక్‌డౌన్' సినిమాతో అలరించిన అనుపమ, ప్రస్తుతం 'క్రేజీ కళ్యాణం' అనే సినిమాలో నటిస్తున్నారు.



# అత్యంత తక్కువ టికెట్ ధరకు హే బల్‌వంత్

కొన్ని సంవత్సరాల వెనక్కి వెళ్లినట్లయితే తెలుగు సినిమా పరిశ్రమలో టికెట్ ధరలు కాస్త తక్కువగా ఉండేవి. అలాగే ఓటీటీల వెసులుబాటు కూడా లేదు.దానితో పెద్ద ఎత్తున ఫ్యామిలీ ఆడియన్స్, యూత్, కామన్ ప్రేక్షకులు కూడా సినిమాను థియేటర్కు వెళ్లి చూసేవారు. దానితో కాస్త మంచి సినిమాలకు సూపర్ వసూళ్లు దక్కడం, యావరేజ్ సినిమాలు కూడా బ్రేక్ ఈవెన్ ను కంప్లీట్ చేసుకునేవి. కానీ కొన్ని సంవత్సరాలుగా స్టార్ హీరోల సినిమాలకు టికెట్ ధరలను భారీగా పెంచుతున్నారు. అలాగే కొంచెం క్రేజ్ ఉన్న సినిమాల టికెట్ ధరలను కూడా అలాగే పెంచేస్తున్నారు. ఇక సినిమా విడుదల అయ్యి నెల తిరగకుండానే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. దానితో చాలామంది ప్రేక్షకులు అంత డబ్బు పోసి సినిమాను థియేటర్కు వెళ్లి చూడాలా? నెల రోజుల్లోనే ఇంట్లో అంతా కలిసి చూడొచ్చు అనే అభిప్రాయానికి వచ్చేసారు. దానితో స్టార్ హీరోల సినిమాలకు బ్లాక్బస్టర్ టాక్ వచ్చిన సందర్భంలో, మరికొన్ని సినిమాలకు మాత్రమే పెద్ద ఎత్తున కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చిత్రాలు బ్రేక్ ఈవెన్ కావడం కష్టంగా మారింది. దానితో చిన్న సినిమాల నిర్మాతలు కొత్త స్ట్రాటజీతో ముందుకు వస్తున్నారు. తమ సినిమాను అత్యంత తక్కువ టికెట్ ధరకు చూడండి అని ఆఫర్లు ఇస్తున్నారు. తాజాగా ఇదే ఫార్ములాను సుహాస్, శివానీ నాగారం జంటగా గోపి అచ్చర దర్శకత్వంలో రూపొందిన హే బల్‌వంత్ మూవీ యూనిట్ కూడా ఫాలో అయ్యింది. తాజాగా ఈ మూవీ బృందం వారు 99 రూపాయలకే రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ స్క్రీన్లలో ఈ సినిమాను ప్రదర్శిస్తున్నట్లు, తక్కువ టికెట్ ధరకు ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేయండి అని ఆఫర్ను ఇచ్చారు. మరి ఈ ఆఫర్ సినిమా వసూళ్లపై ఏ స్థాయి ప్రభావాన్ని చూపిస్తుందో చూడాలి.



# ఆ సమయంలో మళ్ళీ ఎవరినైనా నమ్ముతానని అనుకోలేదు..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు. గత కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మూవీ పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో.. తాజాగా, ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన వ్యక్తిగత జీవితం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా నాగచైతన్యతో విడాకుల తర్వాత తన పరిస్థితి ఎలా ఉండేదో, రాజ్ నిడిమోరు పరిచయం తనను ఎలా మార్చిందో ఆమె వివరించారు. "నేను విడాకులు తీసుకున్న సమయంలో చాలా కుంగిపోయాను. నా చుట్టూ ఒక గోడ కట్టుకుని ఎవరినీ రానివ్వలేదు. మళ్ళీ ఎవరినైనా నమ్ముతానని లేదా వేరొకరిపై ఆధారపడతానని అస్సలు ఊహించలేదు. కానీ, రాజ్ అందించిన ప్రేమను, స్నేహాన్ని స్వీకరించే మనస్తత్వం నాకు ఉండటం నా అదృష్టం. రాజ్ లాంటి వ్యక్తి నా జీవితంలో ఉండటం వల్ల నేను ఇప్పుడు ఒక మంచి మనిషిగా మారాను" అని సమంత ఎమోషనల్ అయ్యారు. తనలో వచ్చిన ఈ సానుకూల మార్పును అందరూ గమనిస్తున్నారని, తన పాత స్నేహితురాలు కూడా ఈ విషయాన్ని నేరుగా చెప్పారని సమంత పేర్కొన్నారు. విడిపోయిన ప్రారంభ రోజుల్లో చాలా లో-ఫేజ్‌లో ఉన్న తనకు, రాజ్‌తో ఏర్పడిన స్నేహం జీవితం పట్ల ఉన్న నమ్మకాన్ని మార్చేసిందని ఆమె వెల్లడించారు. 2021లో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' సెట్స్‌లో వీరిద్దరికీ పరిచయం ఏర్పడగా, అది కాలక్రమేణా బలపడి గతేడాది వివాహ బంధానికి దారితీసింది. పెళ్లి చేసుకుని వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంట తమ పర్సనల్ లైఫ్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.



# అన్నం పెట్టే ఇండస్ట్రీని గౌరవించండి

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగి, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ బిజీగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని నటుల బాధ్యతలపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ఒక నటిగా తన వృత్తి పట్ల తనకు ఎంత గౌరవం ఉందో చెబుతూ, భాష తెలియకుండా నటించే వారిపై ఆమె పరోక్షంగా చురకలు వేశారు. చాలామంది నటీనటులు ఇతర భాషల్లో నటించేటప్పుడు డైలాగులకు బదులుగా కేవలం అంకెలు (1, 2, 3) లేదా 'అఆ' లు చెబుతూ మేనేజ్ చేస్తుంటారు. దీనిపై రకుల్ స్పందిస్తూ.. "నేను స్వతహాగా మోసగత్తెను కాదు. సెట్స్‌లో 1, 2, 3 లేదా అ ఆ అని చెప్పి నా లైన్లను నేను పూర్తి చేయలేను. ఒక పరిశ్రమ మనకు అన్నం పెడుతున్నప్పుడు మనం దాన్ని గౌరవించాలి. మనకు ఇంత ప్రేమను ఇస్తున్నప్పుడు.. కనీసం ఆ భాషను నేర్చుకోవడం మనం చేయాల్సిన కనీస బాధ్యత" అని ఆమె స్పష్టం చేశారు. తనకు ఎలాంటి పాత్రలు చేయాలని ఉందనే విషయంపై రకుల్ మాట్లాడుతూ.. "ఒక నటిగా నాకు విభిన్నమైన, ముఖ్యంగా నెగటివ్ రోల్స్ చేయడమంటే చాలా ఇష్టం. అది చాలా ఆకర్షణీయంగా అనిపిస్తుంది. అయితే ఇందులో ఒక సమస్య ఉంది. మీరు ఒకసారి నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపిస్తే, మేకర్స్ మిమ్మల్ని మళ్ళీ 'గర్ల్ నెక్స్ట్ డోర్' (పక్కింటి అమ్మాయి) పాత్రల్లో చూడటానికి ఇష్టపడరు" అని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నటిగా పరిపూర్ణత కోసం తాను పడే తపనను వివరించిన రకుల్, భాష ఏదైనా సరే అందులో లీనమై నటించడమే తన విజయ రహస్యమని చెప్పుకొచ్చారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.